సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం 2, ఫిబ్రవరి 2025 8 పేజీలు

# శాసన మండలి ఎన్నికలకు పటిష్ఠ ఏర్పాట్లు

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి
- ఫిబ్రవరి 3 నుంచి నామినేషన్ల స్వీకరణ
- ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ





## ఆచరణ సాధ్యంకాని హామీలతో
# కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది

అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలు

బీఆరెస్ జిల్లా అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు రేగా కాంతారావు

ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - ఆచరణకు సాధ్యం కానీ హామీలతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ గద్దెనెక్కిందని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. కాంగ్రెస్ మోసాలను ప్రజల్లో ఎండగట్టాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని మర్కోడు పంచాయతీ సుద్దరేవు గ్రామానికి చెందిన కొమరం లక్ష్మణరావు మాతృమూర్తి అంత్యక్రియలో పాల్గొన్నారు. అనంతరం రామంజి గూడెం పంచాయతీ తునికిబండ్ల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొగ్గెల లక్ష్మయ్య తండ్రి దశదినకర్మలకు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించారు.

2వ పేజీలో...



# వాల్టా... ఉల్టా

- చట్టానికి తూట్లు?
- ఆదమరిచారా....అనుమతులు మాకెందుకు అనుకున్నారా?
- పచ్చని చెట్టుపై గొడ్డలి పెట్టు

తల్లాడ సూర్య మేజర్ న్యూస్ : "పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు","మొక్కలు పెంచుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం"ఇలాంటి నినాదాలు అన్నీ కాగితాలకే పరిమితం.పర్యావరణ దినోత్సవం,వన మహోత్సవం లాంటి కార్యక్రమాల సందర్భంలో ప్రతి ఒక్కరికి పకృతిపై ప్రేమ పుట్టుకొస్తుంది.పకృతిలో మనిషి,చెట్టు పరస్పర ఆధారితం.మనిషికి ఆక్సిజన్, చెట్టుకు కార్బన్ డై యాక్సైడ్ కావాలి అంటే ఒకరి నిచ్వసం మరొకరి ఉచ్ఛ్వాసం అవుతుంది.అందుకే చెట్లను ప్రాణదాతలుగా, ఉద్యానవనాలను ఊపిరితిత్తులుగా పేర్కొంటూ ఉంటారు .భూతాపం పెరుగుదలకు కారణమైన కర్బన ఉద్గారాలను, నగరంలో నానాటికి పెరుగుతున్న ధ్వని కాలుష్యాన్ని తగ్గించే శక్తి చెట్లకు ఉంది.అంతేకాకుండా పశు పక్షాదులకు నీడని,ఆహారాన్ని ఇస్తూ జీవవైవేద్యానికి చెట్లు చేసే మేలు అనుపమానం. పచ్చదనం పెంపొందించే దిశగా హరితహారం పేరుతో ప్రతి ఏటా ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని హెచ్చిస్తూ కోట్ల సంఖ్యలో మొక్కలు నాటుతూ ఉంటే అభివృద్ధి పేరుతో ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో సైతం ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా దశాబ్దాల నాటి చెట్లను తొలగిస్తుండటం విమర్శలకు తావిస్తుంది.

2వ పేజీలో...

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు బాధ్యతాయుతంగా కృషి చేయాలి

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

ఆపరేషన్ స్మైల్ -11వ విడుతలో 40 మంది బాలకార్మికులకు విముక్తి




2లో

# బ్యాంకు ఖాతాదారులకు వాహనాల పార్కింగ్ ఇక్కట్లు



2లో

పినపాక, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతాదారులు తీసుకువచ్చే వాహనాలకు పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో తాడ్వాయి - బయ్యారం ప్రధాన రహదారిపై నిలిపి ఉంచడంతో ఆ దారిలో ప్రయాణించే ఇతర ద్విచక్ర, ఆటో, భారీ వాహనాలకు అసౌకర్యంగా ఉండటమే కాకుండా వాహన ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. ఇటీవల కాలంలో ఆర్.బి.ఐ సూచనల మేరకు తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మారిన తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకుకు తమ ఖాతా సేవలను పునరుద్ధరించు కోవడంలో భాగంగా

# కల్తీ విత్తనాల దెబ్బకు కుదేలైన కోయచలక వరి రైతులు

రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్ : ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం కోయచలక గ్రామానికి చెందిన రైతులు ఏసంగి వరి పంట కు గాను "నూజివీడు కంపెనీ ఓంకార్ అనే వైరైటి విత్తనాలు తీస్కొని రావటం జరిగింది కానీ పంట నాటిన 30 నుండి 40 రోజుల మధ్యలోనే పూర్తిగా పెరగక ముందే పొట్ట దశకు వచ్చి ఈని నాసి రకం కంకులు వేశాయి.



2లో

## టైర్ పంచర్ అవడంతో పల్టీ కొట్టిన వాహనం

వైరా టౌన్(సూర్య న్యూస్): మండల పరిధిలోని స్టేజీ పినపాక బ్రిడ్జి సమీపంలో శనివారం కూలీలతో వెళ్తున్న ట్రాలీ ఆటో ప్రమాదవశాత్తు టైర్ పంచర్ అవడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన పంట పొలాల్లోకి దూసుకుని వెళ్లి పల్టీ కొట్టింది.ట్రాలీ ముందు టైరు పేలిపోవడంతో వాహనాన్ని డ్రైవర్ కంట్రోల్ చేయలేక పోవడంతో రోడ్డు పక్కన ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లి పల్టీ కొట్టింది ట్రాలీ ఆటోలో 11 మంది ప్రయాణిస్తున్నట్లు గుర్తించారు. మొక్కజొన్న పనికి వెళుతున్న కూలీల్లో ముగ్గురికి గాయాలు అయ్యాయి. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని వ్యవసాయ కూలీలు ఊపిరి పీల్చుకున్నారు.





సూర్య
www.suryaa.com
ఆదివారం 2, ఫిబ్రవరి 2025

# శాసన మండలి ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు







**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఐడిఓసి కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని,ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్నీ, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను, నిబంధనల ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించవచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 మంది ఓటర్లు దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 23 పోలింగ్ కేంద్రాల పరిధిలో 1949 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. దీనిలో పురుషులు1038 మంది, మహిళలు 911 మంది ఉన్నారని తెలిపారు. ఎన్నికల కమిషన్ తుది జాబితా అనంతరం ఉపాధ్యాయ ఓటర్ నమోదు దరఖాస్తులు 108 ఉన్నాయని, అందులో 47 ఆమోదించామని,27 దరఖాస్తులు తిరస్కరించామని తెలిపారు. అధికారుల వద్ద 34 ఉపాధ్యాయుల ఓటర్ నమోదు దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటిని పరిశీలించి సకాలంలో పంపించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, సిపిఓ సంజీవరావు, ఎన్నికల సూపరింటెండ్ ధారప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు బాధ్యతాయుతంగా కృషి చేయాలి

**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ -11విడుతలో జిల్లా వ్యాప్తంగా 40 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఇందులో భాగంగా జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్ -11 కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగిందన్నారు.ఇందులో 40 మంది బాలకార్మి కులను గుర్తించడమైనదని తెలిపారు. ఇందులో 33 మంది మగ పిల్లలు, ఏడుగురు బాలికలు ఉన్నారని తెలిపారు. ఈ 40 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 27 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. బాలల హక్కుల ను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకు న్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. ఆపరేషన్ స్మైల్ -11లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

## కల్తీ విత్తనాల దెబ్బకు కుదేలైన కోయచలక వరి రైతులు

మొదటి పేజీ తరువాయి



ఇది గమనించిన రైతులు కంపెనీ ప్రతినిధులకు, ఏఈఓ కి చెప్పటం జరిగింది ఇవాళ ఉదయం కంపెనీ ప్రతినిధులు ఫీల్డ్ కు వచ్చి పొలాలు చూడటం జరిగింది. 10 మందికి పైగా రైతులు దాదాపుగా 30 ఎకరాల్లో వరి పంట వేయటం జరిగింది పెట్టిన పెట్టుబడి ఐతేనేం పంట దిగుబడి నష్టం వల్ల అయితేనేమి ఒక్కో ఎకరానికి ఒక్కో రైతు కు దాదాపుగా 50.000/- నష్టం జరిగింది ఎంతో ఆశతో భూమి కౌలు కు తీసుకొని పెట్టుబడి అప్పు తీసుకొచ్చి పంట వేస్తే ఇలా అవుతుంది అనుకోలేదు అని రైతులు వాపోతున్నారు వ్యవసాయ అధికారులు ఏవో, ఏడీ, కలెక్టర్ నష్టపోయిన తమకు న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు వరి పొలాలు నష్ట పోయిన రైతులు, తోట రవి, చెరుకూరి నరేష్, అమరం శివ, చెరుకూరి వెంకటేశ్వర్లు, హనుమంతరావు, మహేష్, మద్దాల శ్రీను, కటారి బ్రహ్మం, వారితో పాటు గ్రామ మాజీ సర్పంచ్ హరి ప్రసాద్, తోట వెంకటేశ్వర్లు వేసిన పంటను కంపెనీ వాళ్ళతో కలసి చూపించడం జరిగింది. నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం

# ఆచరన సాధ్యంకాని హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది

మొదటి పేజీ తరువాయి



అనంతరం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాయం నరసింహారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.ఎన్నికల ముందు ఆర్ గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించిందన్నారు. చిన్న గ్రామపంచాయతీల ను సంక్షేమ పథకాలను అందించడం కోసం ఎంపిక చేసుకోలేకపోవడం ఈ ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గ్రామసభల్లో ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. ఈడి దాడుల్లో మంత్రి పొంగిలేటి ఇంట్లో పట్టుబడిన డబ్బులు ఎక్కడికి వెళ్లాయో కేంద్ర ప్రభుత్వం సమాచారం ఇవ్వడం లేదని ప్రజల పక్షాన ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటివరకు రైతు భరోసా ఇవ్వలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణకు నోచుకునే హామీల గురించి ప్రజాక్షేత్రంలో గ్రామ సభలో ప్రశ్నించిన వారిపై భౌతికంగా దాడులకు పాల్పడడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ కు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హనుమంతరావు ,మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, పిఎసిఎస్ చైర్మన్ గుగ్గేల రామయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాయం నరసింహారావు, ప్రధాన కార్యదర్శి షేక్ బాబా, నాయకులు మహమ్మద్ ఖయ్యూం సయ్యద్ ఆరిఫ్ సతీష్ ఆదామ్ సత్యం సాంబశివరావు నరసింహారావు శ్రీను ప్రవీణ్ పాల్గొన్నారు.

# వాల్టా....ఉల్టా

మొదటి పేజీ తరువాయి



కొత్తగా మొక్కలు నాటి పెంచడం అటు ఉంచితే,బాగా పెరిగిన చెట్లను ఏదో ఒక కారణంతో తొలగిస్తుండటం పట్ల తీవ్ర విమర్శలు వస్తున్నాయి.ఇంటి ముందు సొంతంగా పెంచుకున్న చెట్టు నరకాలంటేనే ప్రభుత్వ నిబంధనలు ఒప్పుకోవు,అలాంటిది నగరం నడి బొడ్డున ఉన్న మండల పరిపాలన అధికారుల కార్యాలయాల సముదాయం ఉన్న ప్రాంగణంలో తాహసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇంటి కోసం ఏపుగా పెరిగిన బాధం,గానుగ చెట్లను కనీసం సంబంధిత శాఖ అధికారుల అనుమతి లేకుండా నరికి వేయటం పై పకృతి ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మండల పాలన అధికారులే చట్టాన్ని ఉల్లంఘించి ముంగిట్లో ఉన్న చెట్లను నరికించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చట్టం సామాన్యులకేనా?లేక చట్టం అధికారులకు చుట్టమా?అని ప్రశ్నిస్తున్నారు.మండల పరి పాలన అధికారులే చట్టానికి తూట్లు పొడిచి పచ్చని చెట్లపై గొడ్డలి వేటు వేస్తుంటే సామాన్యుల పరిస్థితి ఏంటని మండల ప్రజలు అంటున్నారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం చెట్లను తీసివేయాల్సిన అవసరం లేకుండా ఖాళీగా ప్రభుత్వ స్థలం ఉన్న అధికారులు మాత్రం ఓల్టా చట్టాన్ని ఉల్టా చేసి చట్టానికి తూట్లు పొడుస్తూ అనుమతులతో మాకేంటి అన్నట్లు వ్యవహరిస్తూ కనీస సంబంధిత శాఖ అధికారులకు సైతం ముందస్తు సమాచారం కూడా ఇవ్వకుండా ప్రజాదనంతో చేసిన పనిని నిర్వీర్యం చేయటంపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ,ఈ ఘతుకానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## బ్యాంకు ఖాతాదారులకు వాహనాల పార్కింగ్ ఇక్కట్లు

మొదటి పేజీ తరువాయి



అధిక సంఖ్యలో ఖాతాదారులు బ్యాంకుకు రావడం, డ్వాక్రా మహిళలు, పింఛన్ లబ్ధిదారులు బ్యాంకు చుట్టూ తిరగటం మూలాన అనేక సంఖ్యలో వాహనాలు బ్యాంకు వద్దకు రాకపోకలను కొనసాగించడం మూలాన ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. ప్రతి నెల 5వ తారీఖు నుంచి 20వ తారీకు వరకు ఇదే పరిస్థితి నెలకొనటం సర్వసాధారణమైంది కావున బ్యాంకు అధికారులు ఈ సమస్యపై బ్యాంకు అధికారులు స్పందించి బ్యాంకు ఖాతాదారుల వాహనాలను నిలిపి ఉంచుకోవడానికి సరైన స్థల సౌకర్యం లేకపోవడం, ప్రధాన రహదారి కావడంతో వాహన ప్రమాదాలు చోటు చేసుకోక ముందే బ్యాంక్ అధికారులు మేల్కొని వాహనదారుల ఇబ్బందులను తీరుస్తే మంచిదని బ్యాంకు ఖాతాదారులు కోరుకుంటున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత కల్పించాలి

### కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చింతిరాల అరుణ్ రాజ్



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–** త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ,ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత కల్పించాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చింతిరాల అరుణ్ రాజ్ అన్నారు. దేశంలోయువత రాజకీయాల్లోకి రావాలని, అత్యంత అద్భుతమైన పాత్ర పోషించాలని రాహుల్ గాంధీ నాయకత్వంలో నడవాలని కాంగ్రెస్ పార్టీ తోనే యువతకు భవిష్యత్తు ఉందని అయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు, డిసిసి అధ్యక్షులు, ఎంఎల్ఏలు, ఎంపీలు యువతకు తగిన ప్రాధాన్యత ఇచ్చి గుర్తించాలని ఆయన కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత అంత కలిసికట్టుగా పనిచేసి అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంటామని అయన తెలిపారు. పట్టణాల్లో పల్లెల్లో గ్రామపంచాయతీలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్లి ప్రజా సమస్యలు పరిష్కారమే దిశగా ప్రజలకు అండగా ఉంటామనిఅన్నారు. రాబోయే రోజుల్లో యువత అన్ని విభాగాల్లో ముందు ఉండాలని అయన పిలుపునిచ్చారు.

## కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణకు గుండు సున్నా

### టిఆర్ఎస్ పార్టీ నాయకులు రావులపల్లి



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్నా మిగిలిందని భద్రాచలం నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. జాతీయ పార్టీలు తెలంగాణలో 16 పార్లమెంటు స్థానాలు గెలిచి తెలంగాణ ప్రయోజనాలు కాపాడడంలో విఫలమయ్యాని ప్రజలు నమ్మి జాతీయ పార్టీలకు పార్లమెంటులో పట్టం కడితే కనీసం పార్లమెంట్లో తెలంగాణ ప్రయోజనాల పట్ల మాట్లాడటం కూడా కరువైందని పూర్తిగా తెలంగాణ ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ విమర్శించారు.

## వినాయకపురం చిలకలగండి ఆలయంలో ఈనెల 4న వేలంపాట

**అశ్వారావుపేట సూర్య,మేజర్‌న్యూస్)–** మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారు లో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి దేవస్థానంలో ఈనెల 4వ తేదీన వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ ఇఓ ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలో జాతర మహోత్సవం పురస్కరించుకొని ది.26.03.2025 నుండి 01.04.2025 వరకూ ఏడు రోజుల పాటు దుకాణాలు నిర్వహించుకునేందుకు ఈవేలం పాట జరుగుతుందని తెలిపారు. జాతరలో లడ్డు పులిహోర అమ్ముకొనుటకు, కొబ్బరికాయలు అమ్ముకొనుటకు, ఐస్ క్రీమ్ కల్‌డ్రింక్స్ అమ్ముకొనుటకు, కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకొనుటకు, రంగుల రాట్నం ఏర్పాటు చేసుకొనుటకు గాను దేవాదాయ శాఖ అధికారుల ఆదేశాలు మేరకు వారి సమక్షంలో ఈనెల 4వ తేదీ మంగళవారం ఆలయ ఆవరణలో వేలం పాట జరుగుతుందని ఆసక్తిగలవారు దరావత్ సొమ్ము చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

## సిపిఐ మహిళా నాయకురాలు అంబోజమ్మ మృతి

### నివాళులర్పించిన ఎమ్మెల్యే, పలువురు ప్రముఖులు





**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ మహిళ నాయకురాలు గణేశుల అంభోజమ్మ(84) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. శనివారం ఆమె మృతదేహానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బొల్లోజు అయోధ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, మున్నా లక్ష్మి కుమారి మండల కార్యదర్శి అనంతలేని సురేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కార్మికులు, కర్షకులకు రైతులకు అనుకూలంగా ఉండాలి

### సిఐటియు ఆధ్వర్యంలో నిరసనకార్యక్రమం



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ కార్మికులు, కర్షకులు రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా ఆయా వర్గాలకు కేటాయింపులు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి డిమాండ్ చేశారు. పార్లమెంటులో కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ కార్మికులకు, రైతులకు, కార్మికులకు అనుకూలమైన ప్రతిపాదనలు చేయాలని కోరుతూ భద్రాచలం పట్టణం అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్రం తీసుకువచ్చిన లేబర్ కోడ్, నల్ల చట్టాలని రద్దు చేయాలని, కార్మిక సంక్షేమానికి ప్రత్యేక నిధి కేటాయించాలని,ఉపాధి హామీ పథకానికి కేటాయింపులు పెంచాలని, రైతాంగానికి కనీసం మద్దతు ధర కల్పించే విధంగా చట్టం తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడుతూ సామాన్య ప్రజల జీవితాలను గాలి వదిలేస్తున్న కేంద్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో చావు దెబ్బ తగిలిందని ఈసారైనా ప్రజల ఆగ్రహాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజా అనుకూలమైన బడ్జెట్ ప్రవేశపెట్టాలని అన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక కర్షక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు అజయ్ కుమార్, రాము కార్మికులు పాల్గొన్నారు.

## 603 సర్వే నెంబర్ లో ఇందిరానగర్ గ్రామపంచాయతీని రెవెన్యూగా మార్చాలి : సిపిఎం డిమాండ్



**ఇల్లందుటౌన్ ,సూర్య(మేజర్ న్యూస్)–** ఇల్లందు మండలంలోని 603 సర్వే నెంబర్ లో గల ఇందిరానగర్ గ్రామపంచాయతీని ఫారెస్ట్ భూ భాగంలో ఉందని కారణాలు చూపుతూ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఫారెస్ట్ అనుమతులు తప్పనిసరి అని అధికారులు పేర్కొనడం సరైనది కాదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ లు అన్నారు. శనివారం మండలంలోని ఇంద్ర నగర్ గ్రామపంచాయతీమొత్తం ఫారెస్ట్ భాగంలో ఉందని ఫారెస్ట్ అధికారులు పేర్కొనడనాన్ని వారు విమర్శించారు. ఫారెస్ట్ భూములు దశాబ్దాలు గడుస్తున్నా గాని ఫారెస్ట్ భూములుగా చూపుతూ అధికారులు ప్రజలతో ఆడుకుంటున్నారని తక్షణమే 603 సర్వే నెంబర్ లో గల జన ఆవాసాలను రెవెన్యూలోకి మార్చాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇందిరానగర్ గ్రామపంచాయతీలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగ సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ లు మాట్లాడుతూ 1976 సంవత్సరం లోనే ఈ ప్రాంత పరిధిలో బీసీ కార్పొరేషన్ ఇండ్ల నిర్మాణానికి నిధులు కేటాయించి 350 ఇండ్లు నిర్మించి బీసీ కాలనీ (వడ్డెర కాలనీ) ఏర్పాటు చేసి ఇందిరానగర్ గా పేరు పెట్టడం జరిగిందని, ఆ తర్వాత 1985లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల పోరాటం నిర్వహించి సుందరయ్యనగర్‌లో 250 పై గా ఇండ్లు ఏర్పాటు చేసి పొజిషన్ సర్టిఫికెట్లు, అసైన్మెంట్ పట్టాలు ఇప్పించడం జరిగిందన్నారు. దశాబ్దాలు గడుస్తున్నా గాని ఇంకా ఈ ప్రాంతం ఫారెస్ట్ భూభాగంలోనే ఉందని అధికారులు పేర్కొనడం వెనక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి, కెసిఆర్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి, డబుల్ బెడ్ రూములు నిర్మాణానికి లేని ఆటంకాలు ప్రస్తుత ప్రభుత్వంలో ఎందుకు వస్తున్నాయో అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి సుదిమళ్ళ గ్రామపంచాయతీలో ఉన్న ఇందిరానగర్ ప్రాంతాన్ని నూతన పంచాయతీగా ఏర్పాటు చేసిన తర్వాత ఆవాసాలు తప్ప ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించడానికి ఖాళీ స్థలం కూడా లేకుండా పోయిందన్నారు. ఫారెస్ట్ భూభాగంలో ఉన్నవారిని ఆ భూభాగం నుండి బయటకు గెంటివేసిన చరిత్ర ఫారెస్ట్ అధికారులకు ఉందని అటువంటి దుస్థితి ఈ ప్రాంత ప్రజలకు కలగవద్దని కావున తక్షణమే అధికారులు స్పందించి ఫాస్ట్ భూ భాగంలో ఉన్న 603 సర్వే నెంబర్లు గల భూభాగాన్ని వెంటనే రెవిన్యూలోకి మార్చాలని లేని పక్షంలో ఆందోళన పోరాటాలకు పూనుకుంటామన్నారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమం లో నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహనరావు, సుందరయ్యనగర్ శాఖ కార్యదర్శి కొడెం బోస్, ఎండీ అబ్బాస్, సోమ కృష్ణ, వజ్జ సురేష్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు సింగరేణి సి అండ్ ఎండీ డిప్యూటేషన్ పొడిగింపు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి సి అండ్ ఎండీ బలరాం డిప్యూటేషన్ ను మరో ఏడాది పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. గత నెల రోజులుగా సి అండ్ ఎండీ బలరాం డిప్యూటేషన్ పై సింగరేణీయుల్లో నెలకొన్న ఉత్కంఠకు తెర పడినట్లు అయింది. 2010 బ్యాచ్ కు చెందిన ఐఆర్ఎస్ అధికారి అయినా బలరాం గత 5 ఏండ్లుగా సింగరేణిలో విధులు నిర్వహిస్తున్నారు. డైరెక్టర్ (ఫైనాన్స్) గా ఉన్న ఆయనను రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాది జనవరి 1వ తేదీ నుండి సింగరేణి సి అండ్ ఎండీ గా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించింది. సదరు ఉత్తర్వులు ప్రకారం బలరాం డిప్యూటేషన్ ను 2024 డిసెంబర్ 4వ తేదీ నుండి మరో ఏడాది పొడిగిస్తూ కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు– టేకులపల్లి సిఐ టి సురేష్







### అనుమతిలేని విత్తనాలు అమ్మిన కొందరిపై కేసు నమోదు

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటామని టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్ తెలిపారు. సందర్భంగా సిఐ మాట్లాడుతూ. ఇటీవల టేకులపల్లి మండలంలోని చంద్రుతండా పంచాయతీ పరిధిలో 52 మంది రైతులు ఓ కంపెనీ సీడ్ మొక్కజొన్న విత్తనాలను వేశారని తెలిపారు. వీరికి కొందరు ఎకరానికి 60వేలు ఇస్తామని, రైతులను నమ్మపలికారు. రైతులు మొక్కజొన్న విత్తనాలు వేసి 15 రోజుల వరకు మొలకెత్తుకపోవడంతో రైతులు అమ్మిన వారినివ అడిగారని తెలిపారు. పంట మొత్తం దున్నేసి మరల వేయాలని అమ్మిన వారు సూచించారన్నారు. దీంతో రైతులు మోసపోయమని తెలిసి చంద్రు తండా పంచాయతీ పరిధిలోని రైతుల ఫిర్యాదు మేరకు టేకులపల్లి మండలానికి చెందిన లక్కినేని సురేందర్, భూక్య రాజేష్ (రాజు) మరికొందరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. టేకులపల్లి మండలంలోని చంద్రు తండా పంచాయతీలో శనివారం మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ అవగాహన కల్పించారు. గుర్తింపు పొందిన విత్తనాలను మాత్రమే వేయాలని , నకిలీ విత్తనాలు వేసి రైతులు మోసపోకూడదని ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్డ్ ఎస్సై శ్రీకాంత్ తోపాటు వ్యవసాయ శాఖ అధికారులు ఉన్నారు.

# జిల్లాలో విమానాశ్రయం, మైనింగ్ యూనివర్సిటీకి నిధులేవి

## వ్యవసాయ, ఉపాధి రంగాలకు కోత విధించి బడ్జెట్లో తీరని అన్యాయం

## సంపన్నుల బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ప్రతిపాదనలో ఉన్న విమానాశ్రయం నిర్మాణంకోసం అదేవిధంగా మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటుకు కోసం కేంద్ర బడ్జెట్లో కేటాయింపులు జరపకపోవడం జిల్లా ప్రజలను నిరాశకు గురిచేసిందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025–26 కేంద్ర బడ్జెట్ సాబీర్ పాషా స్పందిస్తూ వ్యవసాయ, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి రంగాలను పూర్తిగా బడ్జెట్లో పూర్తిగా విస్మరించి రైతులను, నిరుద్యోగులను నిరాశకు గురిచేశారన్నారు. గత ఏడాదికంటే మౌలిక సదుపాయాల అభివృద్ధికి కోసం కేటాయించే నిధుల్లో కోతలు విధించడమేంటని ప్రశ్నించారు. మధ్యతరగతి వర్గాల ఆర్థిక భారాన్ని తగ్గించే విధంగా ఆదాయపన్ను విషయంలో ప్రత్యేకమైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నామని గొప్పలు చెప్పుకున్న కేంద్రం అందుకు నిధులు కేటాయించలేదని, విభజన హామీల ఊసెత్తలేదని, హైదరాబాద్ రీజనల్ రింగు రోడ్డు, మూసి నది ప్రక్షాళన, మెట్రో రైల్ విస్తరణ వంటి వాటికి కేంద్రం నిధులు కేటాయించకుండా తెలంగాణా రాష్ట్రానికి అన్యాయం చేశారని, నిర్మలమ్మది సంపన్నుల బడ్జెట్, ధనికులు, కార్పొరేట్ వర్గాలకు కొమ్ముకాసే బడ్జెట్ మాత్రమేనని సాబీర్ పాషా విమర్శించారు.

# అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ విష్ణుమూర్తికి మాతృవియోగం





మంగాయమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యేలు

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)– జూలూరుపాడు గ్రామ వాసి అసిస్టెంట్ కమిషనర్ అఫ్ పోలీస్ సబ్బతి విష్ణుమూర్తి, సీనియర్ పాత్రికేయులు శివమూర్తికి మాతృవియోగం కలిగింది. విష్ణుమూర్తి,శివమూర్తి ల తల్లి న సబ్బతి మంగాయమ్మ (78)అనారోగ్యంతో శుక్రవారం హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రి లొ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆమె పార్థివదేహాన్ని జూలూరుపాడు కు తీసుకువచ్చారు. విష్ణుమూర్తి కి అత్యంత సన్నిహితులైన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కెఆర్ నాగరాజు మంగాయమ్మ మరణించిన సమాచారం తెలిసి జూలూరుపాడు లోని విష్ణుమూర్తి నివాసానికి వెళ్లి మంగయమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. సబ్బతి విష్ణుమూర్తి, శివమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా లేళ్ళ వెంకటరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ,మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు శారి,కొత్తగూడెం మాజీ జడ్పీటీసీ పరంజ్యోతి, సింగరేణి ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ జనరల్ మేనేజర్ గోనె శ్రీకాంత్,మాలమహానాడు భద్రాద్రి జిల్లా అధ్యక్షులు పూల రవీందర్,మద్దెల శివకుమార్, వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ, మిరియాల కిరణ్ కుమార్, పలువురు పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొని మంగాయమ్మ పార్థివదేహానికి నివాళులర్పించారు.

# సెంట్రల్ కౌన్సెల్ మెంబర్స్ ను జీఎం కేజీఎం పరిచయం చేసిన వైస్ ప్రెసిడెంట్ రజాక్



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– ఐఎన్టీయుసి అల్ ఇండియా ప్రెసిడెంట్ సంజీవరెడ్డి సారథ్యంలోఐ ఎన్ టీ యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఇటీవల కొత్తగూడెం ఏరియా నుండి కొత్తగా సెంట్రల్ కౌన్సిల్ లో కొంతమందికి స్థానం కల్పించడం జరిగినది. శనివారం వారిని కొత్తగూడెం ఏరియా జీఎం షాలేం రాజు కు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ సమక్షంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ పరిచయం చేసారు. అదేవిదంగా కొత్తగా జీఎం స్ట్రక్చర్ , బ్రాంచ్ కమిటీ మెంబెర్ లు ఎన్నిక కాబడిన ఐఎన్ టీయుసి నాయకులను ఈ సందర్భంగా జీఎం కు పరిచయం చేసారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సేఫ్టీ తో కూడిన ప్రొడక్షన్ రావడానికి ఐఎన్ టీయుసి యూనియన్ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ పరిచయ కార్యక్రమాన్ని ఉద్దేశించి రజాక్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియాను ప్రొడక్షన్, ప్రొడక్టివిటీ సంక్షేమభివృద్ధిలో ముందుకు తీసుకుపోవడానికి ఐఎన్టీయుసి నాయకులు తోడ్పాటును అందిస్తారని హామీ ఇచ్చారు. పదవులు వచ్చిన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఐ ఎన్ టీ యు సి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ. రజాక్, జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూటుక రాజేశ్వర్ రావు, బావి నాగేశ్వరరావు, జిదుల రాజేశ్వరరావుసెంట్రల్ కమిటీ మెంబెర్ లు సకినాల సమ్మయ్య, పోశం శ్రీనివాస్, మల్లారపు కొమరయ్య, రామారావు, బ్రాంచ్ నాయకులు గౌస్ ,భీముడు, విప్లవ రెడ్డి, సీతారామరాజు,జీఎం స్ట్రక్చర్ మెంబెర్స్ చెన్నకేశవ, టీ. నాగార్జున, చీఫ్ ఆర్గనైజషన్ సెక్రటరీ ఎస్ కె గౌస్, పిట్ సెక్రటరీ లు చిలక రాజయ్య, సత్తార్ పాషా, సి హెచ్ కుమార్, నటరాజు, సంగారావు జల్లి కిరణ్,. ఐఎన్టీయుసి నాయకులు రామ్మోహన్ రావు, వల్లలా సంబమూర్తి, వై శంకర్, కె. కుమార్, కె. క్రిష్ణ, కల్వల శ్రీనివాస్, మురళి,తదితరులు పాల్గొన్నారు.

# మొయినుద్దీన్ ను న్యూ ఢిల్లీ అసెంబ్లీ కేంద్రానికి కో అబ్జర్వర్గా నియమించిన ఎఐసిసి



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– మహమ్మద్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ ను ఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం లోని సుల్తాన్ పూర్ నుండి న్యూ ఢిల్లీ నియోజకవర్గ కేంద్రానికి కో అబ్జర్వర్ గా ఏఐసీసీ నిర్ణయించింది. ఈ మేరకు ఆయన ఉత్తర్వులు జారీ చేసి ఢిల్లీ నగరంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేయవలసిందిగా కోరారు. ఈ మేరకు గౌసమొయినుద్దీన్ తన టీకాలను సుల్తాన్పూర్ నుండిన్యూ ఢిల్లీ కేంద్రానికి మార్చారు. ఈ నియోజకవర్గం లో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, అదేవిధంగా భారతీయ జనతా పార్టీ తరపున మాజీ ముఖ్యమంత్రి కుమారుడు పోటీలో ఉన్నారు.

# మున్సిపల్ కమిషనర్గా పదవీ బాధ్యతలు చేపట్టిన ప్రసాద్ రావు



మణుగూరు సూర్య మేజర్ న్యూస్)– మణుగూరు మున్సిపల్ కమిషనర్ బదిలీ కావడంతో భువనగిరి మండలం నుండి పదోన్నతి పై మణుగూరు మున్సిపల్ కమిషనర్ గా టి.ప్రసాద్ రావు శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పెండింగ్ లో ఉన్నటువంటి పలుఅభివృద్ధి సమస్యలపై పరిశీలించి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# అంబోజమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎమ్మెల్యే రేగా



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన సిపిఐ నాయకురాలు గణేశుల అంబో జమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం చెందింది. ఆమె పార్థివ దేహానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి ఆసుపత్రిలో అరుదైన చికిత్స

## విజయవంతమైన మోకాళ్ళ ఆపరేషన్

## వైద్యులను అభినందించిన సిఎంఓ



కొత్తగూడెం సింగరేణి , సూర్య (మేజర్ న్యూస్)– ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి ప్రధాన ఆసుపత్రి వైద్యులు శనివారం అరుదైన చికిత్సలైన మోకాళ్ళ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఆసుపత్రి సీఎంఓ డాక్టర్ సుజాత ప్రోత్సహంతో అదే ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రేష్మ, డాక్టర్ సువర్ణ రేఖలు మోకాళ్ళ నొప్పుల వ్యాధితో బాధపడుతున్న పేషంట్లకు మోకాలు చిప్ప మార్పిడి శస్త్ర చికిత్సలను నిర్వహించారు. సదరు శస్త్ర చికిత్సలకు హైదరాబాద్ లోని కార్పొరేట్ ఆసుపత్రిలో చేపిస్తే సుమారు రూ 2 లక్షల వ్యయం అవుతుంది. కానీ సింగరేణి ఆసుపత్రిలో అందుకు సంబంధించిన పరికరం రూ 65వేల కు కొనుగోలు చేసి తక్కువ వ్యయంతో ఆపరేషన్ నిర్వహించారు. దీని వల్ల సింగరేణికి ఆదాతో పాటు రోగి కూడా హైదరాబాదు వెళ్లకుండా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆపరేషన్ కు డాక్టర్ నాగరాజు,డాక్టర్ విష్ణు మూర్తి , డాక్టర్ రవళి, అనస్తేషియా వైద్య బృందం సహకరించారు.

# మహా కుంభమేళలో మృతి చెందినవారి సంతాపం వ్యక్తం చేసినా నయం ఖురేషి..



కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)– ఇటీవలే ఉత్తర ప్రదేశ్ లోని ప్రైగరాజ్ లో జరిగిన మహా కుంభమేళలో తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన 58 మంది భక్తులకు రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి ఒక ప్రకటనలో తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కోట్లాది భక్తులు దర్శించుకునే సమయంలో సరైన ఏర్పాట్లు చేయడంలో ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రా ప్రభుత్వం విఫలమైనదని పోలీస్ బందోబస్తూలో అంతరాయంమే కారణమని ఆరోపించారు. మృతి చెందినవారిలో మన తెలుగు వారు కూడా ఉన్నారని తన దృష్టికి వచ్చిందని చెప్పుతూ మరణించిన భక్తుల ఆత్మకు శాంతి కలగాలని అల్లాను వేడుకుంటూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సరైన జాగ్రత్తలు తీసుకొని భక్తులకు అంతరాయం కలగకుంట చూసుకుంటే బాగుంటుందన్నారు.

# పామాయిల్ చెట్టు నుండి కింద పడి కూలి మృతి



దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)– మండల పరిధిలోని జమీందారు బంజర్ గ్రామంలో శనివారం విషాదం, చోటుచేసుకుంది. పామాయిల్ చెట్టు నుండి కింద పడి కూలి మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు మేరకు అదే గ్రామానికి చెందిన మొడియం రాంబాబు (38) రోజువారి కూలీగా పామాయిల్ గెలలు నరుకుతూ జీవనం సాగిస్తాడు. అదే క్రమంలో గోపాలపురం గ్రామం వద్ద ఉదయం పామాయిల్ చెట్టు ఎక్కి గెలలు నరుకుతూ ఉండగా అదుపుతప్పి కింద పడిపోయాడు. ఈ సంఘటన గమనించిన తోటి కూలీలు హుటాహుటిన హాస్పటల్ తీసుకువెళ్లారు. వైద్యులు పరిశీలించి మరణించినట్లు నిర్ధారించారు. మృతుడికి ఇద్దరు కుమారులు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# జటంగి వెంకన్న ఆశయాల సాధనకై పోరాడాలి

**– జె. సీతారామయ్య, తుపాకుల నాగేశ్వరరావు**

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**

ఇటీవల అనారోగ్యంతో మరణించిన సిపిఐ (ఎం–ఎల్)న్యూడెమోక్రసీ పోలారం గ్రామకమిటీ నాయకులు,ఐఎఫ్టియు జిల్లా నాయకులు జటంగి వెంకన్న(జెకె) ఆశయసాధనకై పోరాడాలని సిపిఐ (ఎం–ఎల్)న్యూ డెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు,ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి జే. సీతారామయ్య పిలుపునిచ్చారు. శనివారం ఇల్లెందు మండలం పోలారంలో నిర్వహించిన జటంగి వెంకన్న సంతాప సభలో వారు పాల్గొని మాట్లాడారు. జటంగి వెంకన్న న్యూ డెమోక్రసీలో కొనసాగుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని అన్నారు. పోలారం గ్రామపంచాయతీలో కారోబారుగా విధులు నిర్వహిస్తూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నిర్మాణంలో కీలకపాత్ర పోషించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా,జిల్లా అధ్యక్షులుగా ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకుడిగా బాధ్యతులు నిర్వహించారని అన్నారు.కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడారని గత 34 రోజుల సమ్మెలో క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు.జటంగి వెంకన్న మరణం న్యూడెమోక్రసీ కి, ఐఎఫ్టియు కి



తీరనిలోటని అన్నారు.జటంగి వెంకన్న ఆశయాల సాధనకై పోరాడటమే మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.సిపిఐ (ఎం–ఎల్)న్యూడెమోక్రసీ గ్రామకమిటీ కార్యదర్శి కల్తి సీతారాములు అధ్యక్షతన జరిగిన ఈసభలో ముందుగా జటంగి వెంకన్నకు స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం జటంగి వెంకన్న చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ (ఎం–ఎల్)న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు,మాజీ సర్పంచ్ వాంకుడోత్ సరోజన,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కుసారంగపాణి,రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్,జిల్లా నాయకులు తొగర సామెల్,పందిర్లపల్లి వీరన్న,రామిశెట్టి నరసింహారావు, మూడు బిచ్చు,న్యూ డెమోక్రసీ నాయకులు మోడెం వెంకన్న, భూక్య మాంగ్య, వాంకుడోత్ హర్జ, తొడుచు రామచంద్రు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టిలో జరిగిన జేబియం క్యాంపస్ డ్రైవ్కు 61 మంది విద్యార్థుల ఎంపిక

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రముఖ అంతర్జాతీయ ఆటో రంగ సంస్థ జేబియం గ్రూప్ సంస్థకు తమ కళాశాలకు చెందిన 61 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఆటో రంగంలో పెరుగుతున్న ఆదరణ దృష్ణ ఎంపికైన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని కృష్ణ అభిప్రాయ పడ్డారు. శనివారం కళాశాల ఆవరణలో నిర్వహించిన ఎంపికలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని వారు సూచించారు.37 దేశాలలో విస్తరించి ఉన్న జేబియం సంస్థ తమ కళాశాల విద్యార్థులను ఎంపిక చేయడం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి. ధాత్రి హర్షం వ్యక్తం చేసారు. వివిధ దశలలో నిర్వహించిన పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు వార్షిక ఆధాయంగా 2 లక్షల పై చిలుకు అందుతుందని వారు తెలిపారు. తదనంతర కార్యక్రమంలో వారు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.గ్రాడ్యుయేట్ ట్రైనీ ఇంజనీర్ ఉద్యోగానికి గాను నిర్వహించిన ప్రాంగణ నియామకాలకు ఈ.ఈ. ఈ. మరియు ఈ.సి.ఈ. విద్యార్థులకు అవకాశం కల్పించామని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. ఆటో రంగం, బస్సులు మరియు ఎలక్ట్రిక్ వెహికిల్స్ తయారిలో అంతర్జాతీయంగా



విస్తరించిన జేబియం సంస్థ తమ విద్యార్థులను ఎంపిక చేడడం సదవకాశం అని వారు తెలిపారు. భవిష్యత్ ఎలక్ట్రిక్ వెహికిల్స్ నని, రవాణా రంగంలో మరిన్ని ఆవిష్కరణలు రానున్నాయని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జేబియం సంస్థ హెచ్. ఆర్. హెడ్ బి. ప్రేమా నాథ్, అసిస్టెంట్ మేనేజర్ పురుషోత్తం తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాఎం ఎ.వి.వి. శివ ప్రసాద్, డాఎం జె. రవీంద్రబాబు, డా. యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్‌లో "బ్రైడల్ జువెలరీ షో"

**–10 రోజులపాటు ప్రత్యేక ప్రదర్శన**

**–భారీగా తగ్గింపు ధరలు**

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**



ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, అతిపెద్ద బంగారు నగల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, తమ "బ్రైడల్ జ్యువెలరీ షో"ని మలబార్ గోల్డ్ & డైమండ్స్, ఖమ్మం షోరూంలో ప్రారంభించారు. ఈ "బ్రైడల్ జ్యువెలరీ షో 01 ఫిబ్రవరి నుండి 10 ఫిబ్రవరి, 2025 వరకు కొనసాగుతుంది. భిన్న ప్రాంతాలు, విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నవ వధువుల కోసం కళాత్మకంగా రూపొందించిన ఆభరణాలు ప్రదర్శించబడతాయి. కొత్త పెళ్లికూతురి అందచందాల నుండి పొందిన ప్రేరణతో విస్మయపరిచే ఆభరణాల సేకరణలను ఈ ప్రచారంలో భాగంగా ప్రదర్శిస్తోంది మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్.అంతే కాకుండా, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఇతర బ్రాండ్లు అయిన భారతీయ



వారసత్వ ఆభరణాలు మరియు హస్తకళారూపాల ఆభరణాల బ్రాండ్ 'డివైన్', వజ్రాభరణాల బ్రాండ్ 'మైన్', అన్ కట్ వజ్రాభరణాల బ్రాండ్ 'ఎరా' మొదలైనవి కూడా ఈ ప్రచారంలో చోటుచేసుకున్నాయి.మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వన్ ఇండియా వన్ గోల్డ్ రేట్ అనే ప్రచారం ప్రారంభించింది ఇందులో భాగంగా భారత దేశ వ్యాప్తంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూములలో ఒకే ఉత్తమమైన ధర వినియోగదారులకి అందించడం జరుగుతుంది. అని నిర్వాహకులు తెలియజేసారు. షోరూం మేనేజర్ ఎర్రబోయిన రామారావు, స్టోర్ హెడ్ ఎం విష్ణు మాట్లాడుతూ.. ఈ ప్రత్యేక ఆఫర్లో దాదాపు 25% తగ్గింపు ధరలతో బ్రైడల్ జువెలరీ షోలో అమ్మకాలు సాగిస్తామన్నారు. బ్యూటిషన్ ప్రియాంక, బ్యాంకు ఉద్యోగిని సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ పి.వెంకటకృష్ణ కుటుంబ సభ్యులకు రూ. 7,99,790/– భద్రత ఎక్స్ గ్రేషియా చెక్కు ను శనివారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమి షనర్ మాట్లాడుతూ ...శాఖ పరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

## బేబిమూన్‌లో ఘనంగా మాక్ కోర్టు

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**




ఖమ్మం నగరంలోని బేబిమూన్ పాఠశాలలో శనివారం మాక్ కోర్టు, ఇంగ్లీష్ భాషా నైపుణ్యం పెంచేందించేందకు మెసేజ్ ఓరియెంటెడ్ కాన్వర్జేషన్న కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభా కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కేసా వీరన్న మాట్లాడుతూ ... అపార జ్ఞాన సంపత్తితో విద్యార్థులు ఆల్ రౌండ్ డెవలప్మెంట్ జరగాలని 8వ తరగతి విద్యార్థిలచే మాక్ కోర్టు, 9 వ తరగతి విద్యార్థిలచే చక్కటి ఇంగ్లీష్ భాషా నైపుణ్యంతో కూడిన మెసేజ్ ఓరియెంటెడ్ కాన్వర్జేషన్ కార్యక్రమంను నిర్వహించడం పట్ల అభినందనలు తెలిపారు. ప్రస్తుత సమాజంలో నేరాలు, ఘోరాలు పెరుగుతున్న నేపథ్యంలో న్యాయ వ్యవస్థ పై అవగాహన కోసం విద్యార్థులచే మాక్ కోర్టును నిర్వహించిన తీరు ఎంతో ఆకట్టుకున్నదని కొనియాడారు. న్యాయ వాద వృత్తి పట్ల విద్యార్థులకు ఆసక్తి చూపేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. స్వాతంత్ర్య సమర యోధులు ఎందరో ఈ న్యాయ వాద విద్యను అభ్యసించి సమాజానికి, దేశానికి సేవ చేశారని, బాల్యం నుంచే తల్లిదండ్రులు పిల్లలులను అలా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులు ఆ విధమైన విద్యా బోధన చేయాలని ఉద్బోధించారు. పాఠశాల డైరెక్టర్ కేసా భాస్కర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ఒక పౌరుడు ఒక శాస్త్రవేత్త వేయి పరమాణువులకు సమానమని గుర్తు చేశారు. బాల్యం నుంచే విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని అందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ చక్కటి సందేశాత్మక మరియు క్లాసికల్ నృత్యాలు సభికులను ఎంతో ఆకట్టుకున్నాయి, ఆనందంపజేశాయి. ఈనాటి కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## స్కూల్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**వైరా టౌన్(సూర్య న్యూస్):–**



స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ రహదారి పక్కన ప్రైవేట్ స్కూలు బస్సు ఢీకొని శనివారం వ్యక్తి మృతి చెందాడు.మృతుడు వైరా మండలం దాచాపురం గ్రామానికి చెందిన మోదుగు రవి (40)గా పోలీసులు గుర్తించారు పోలీస్ స్టేషన్ వద్ద ప్రధా న రహదారి పక్కన ఖాళీ స్థలంలో ప్రైవేటు స్కూల్ బస్సు నిలిపి ఉంచారు. మృతుడు మోదుగు రవి దాచాపురం నుంచి పని నిమిత్తం వైరా వచ్చి పని చూసుకొని ఇంటికి వెళదామని రోడ్డు ప్రక్కన నిలిపి ఉన్న స్కూలు బస్సు పక్కకు వెళ్లి మూత్రం పోసుకొని వెను తిరుగుతుండగా బస్సు డ్రైవరు సదరు వ్యక్తిని గమనించకుండా బస్సును నడపటంతో వెనక టైర్లు క్రింద పడిపోయి మృతి చెందాడు. ప్రమాద సంఘటన గురించి తెలుసుకున్న పోలీసులు ప్రమాద సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.మృతదేహానికి పంచినామా చేసి పోస్టుమార్టం కి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# అవగాహనతో తలసేమియాను అరికట్టవచ్చు

**- పెళ్లికి ముందు హెచ్‌బీఏ2 టెస్ట్‌లు చేయించుకోవాలి**

**-ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల సూపరింటెండెంట్ ఎల్.కిరణ్**

**-సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా అవగాహన ర్యాలీ**

**ఖమ్మం,సూర్య బ్యూరో**

తలసేమియాపై అవగాహనతో ఈ వ్యాధిని అరికట్టవచ్చునని ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల సూపరింటెండెంట్ ఎల్.కిరణ్ పేర్కొన్నారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు చేపట్టడం సంతోషించతగ్గ విషయమన్నారు. శనివారం నగరంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పెవిలియన్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వరకు సాగింది. తలసేమియా చిన్నారులు, పులిపాటి ప్రసాద్ నర్సింగ్ కళాశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 15 ఏళ్లుగా సంకల్ప స్వచ్ఛంద సంస్థ నిర్విరామంగా తలసేమియా చిన్నారుల కోసం పనిచేయడం అభినందనీయం అన్నారు. జిల్లాలో 500 మంది వరకు తలసేమియా చిన్నారులున్నట్లు నిర్వాహకులు తెలిపారన్నారు. తలసేమియా చిన్నారుల చిరునవ్వు చూస్తుంటే తనకు సంతోషంగా ఉందని, ఆ చిరునవ్వు వెనుక దాగి ఉన్న బాధను అందరూ గ్రహించాలన్నారు. తలసేమియా రక్తసంబంధ వ్యాధి అని, ప్రస్తుతం ఈ వ్యాధి నియంత్రణకు అనేక ఆధునిక వైద్య చికిత్సలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అందులో బోన్‌మ్యారో మార్పిడి ఒకటన్నారు. పిల్లలకు వ్యాధి రాకుండా ఉండేందుకు పెళ్లికి ముందే హెచ్‌బీఏ2 టెస్ట్‌లు చేయించుకోవడం మంచిదని, జనటిక్ కౌన్సెలింగ్ ముఖ్యమైందన్నారు. ఈ టెస్ట్ చేయించుకుంటే వ్యాధి రాకుండా ముందుజాగ్రత్త తీసుకోవచ్చని తెలిపారు. తలసేమియా చిన్నారులను ఆదరించాలని, చికిత్స విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలను ఈ వ్యాధి నుంచి కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. జిల్లా ఆసుపత్రుల సూపరింటెండెంట్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తలసేమియా పై ప్రజల్లో అవగాహన తక్కువగా ఉందన్నారు. ఈ వ్యాధి పై అవగాహన కల్పిస్తే నియంత్రించవచ్చునన్నారు. తలసేమియా చిన్నారులను ఇతర రాష్ట్రాల్లో వికలాంగులుగా గుర్తిస్తున్నారన్నారు. మన రాష్ట్రంలో కూడా వీరిని వికలాంగులుగా గుర్తించి సదరం సర్టిఫికెట్లు అందజేయమని



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయాలని నిర్వాహకులకు సూచించారు. వీరికి నెలకు రూ.4వేలు పింఛన్ అందితే అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా వీరికి చికిత్సలు అందిస్తున్నామని, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. సంస్థ బాధ్యులు పొద్దుటూరి అనిత మాట్లాడుతూ తలసేమియా వ్యాధిపై ప్రతి ఒక్కరూ చర్చించుకుని, వ్యాధిని నివారించడమే తమ సంస్థ లక్ష్యమన్నారు. 14 మంది చిన్నారులకు సంస్థ ఆధ్వర్యంలో బోన్‌మారో చికిత్స చేయించామని, 12 మంది పిల్లలు విజయవంతంగా తలసేమియా రహిత పిల్లలుగా మారారని తెలిపారు. ఈ వ్యాధిని అరికట్టేందుకు సమాజంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల డిప్యూటీ సూపరింటెండెంట్ బి.కిరణ్, వైద్యులు డి.నారాయణమూర్తి, లక్ష్మీదీప, సంస్థ బాధ్యులు పి.పావని, ఉదయ్ భాస్కర్, రవిచందర్, వంశీ కిరీటి, ఎన్.ఉపేందర్, అనురాధ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే భరోసా....

**- కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలి**

**- ఎమ్మెల్యే మట్ట దంపతులపై సండ్ర వ్యాఖ్యలకు నిరాధారం**

**- నియోజకవర్గానికి మట్టా దంపతులు రెండు కళ్ళు**

**- మాజీ ఎమ్మెల్యే పై మండిపడ్డ కాంగ్రెస్ సైన్యం**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

తెలంగాణ ప్రజలకు "భరోసా" కాంగ్రెస్ పార్టీ అని సత్తుపల్లి నియోజకవర్గానికి "భరోసా" ఎమ్మెల్యే మట్ట రాగమయి, దయానంద్ అని ప్రజలకు భరోసా అంటే కాంగ్రెస్... కాంగ్రెస్ అంటేనే భరోసా అని మండల కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యానించారు. సత్తుపల్లిలో మాజీ మున్సిపల్ చైర్మన్ పాలకవర్గ సభ్యుల అభినందన సభలో కాంగ్రెస్ పార్టీపై ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద ల పై మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చేసిన వ్యాఖ్యలపై పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డా రు. ఆ వ్యాఖ్యలను ముక్తకంఠంతో ఖండించారు. ఈ సందర్భంగా పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు అధ్యక్షతన పత్రికా సమావేశం నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చేసిన వ్యాఖ్యలను పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తిప్పి కొట్టారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డీటాక్స్ వసూలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే అన్నారని డి టాక్స్ వసూలు అంటే ఏంటో తమకు తెలియదని 15 సంవత్సరాలుగా సత్తుపల్లి నియోజకవర్గంలో అనేక రకాలుగా టాక్సులు వసూలు చేసిన సంగతి ప్రజలకు తెలియంది కాదని అన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... ఎమ్మెల్యే రాగమయి నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యే రాగమయి, డాక్టర్ దయానందులు నియోజకవర్గానికి రెండు కళ్ళు అని అన్నారు. వందల కోట్ల రూపాయలతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. 15 సంవత్సరాలుగా



జరిగని అభివృద్ధి సంవత్సర కాలంలోనే చేసి చూపించిన ఘనత ఎమ్మెల్యే రాగమయి దయానంద్ లదని అన్నారు. 2009లో మాజీ ఎమ్మెల్యేగా సత్తుపల్లి కి వచ్చి నేడు వేల కోట్ల ఆస్తులు ఎలా కూడ పెట్టారో సత్తుపల్లి ప్రజలకు తెలపాలని అన్నారు. హైదరాబాదులో, ఇతర రాష్ట్రాలలో వ్యాపార సామ్రాజ్యాన్ని ఏ విధంగా విస్తరించారో సత్తుపల్లి ప్రజలకు తెలియంది కాదని పొట్లపల్లి ఆరోపించారు. అక్రమాస్తులపై సిబిఐ ఎంక్వయిరీ వేయాలని డిమాండ్ డిమాండ్ చేశారు. ప్రజలకు ఉపయోగపడే సలహాలు సూచనలు చేస్తే కాంగ్రెస్ పార్టీ స్వీకరిస్తుందని అన్నారు. నిరాధారమైన ఆరోపణలతో కాంగ్రెస్ ప్రభుత్వం పై, మట్ట కుటుంబం పై బురద జల్లే ప్రయత్నాలు మానుకోవాలని ఎమ్మెల్యే పై మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే గత చరిత్రను మర్చిపోకూడదని కాంగ్రెస్ నాయకులు మేకతోటి కాంతయ్య అన్నారు. ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు మంజూరు జరిగాయని అన్నారు. సంవత్సర కాలంలో జరిగిన అభివృద్ధి కనబడటం లేదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే పై మాజీ ఎమ్మెల్యే చేసిన తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కీసర శ్రీనివాస్ రెడ్డి, గూడూరు మాధవరెడ్డి, అలుగోజు చిన్న స్వామి, చీకటి చిన్న నరసింహారావు, పసుమర్తి విశ్వనాథ్, మోరంపూడి బాబురావు, పిల్లి నవజీవన్ బాబు, మాలోతు రాధాకృష్ణ, మిట్టపల్లి కిరణ్ కుమార్,భూక్యా ప్రసాద్,గోగినేని రమేష్, వంకాయలపాటి పవన్, ఈడ కమలాకర్, వంగ నిరంజన్, గుంట్రు శ్రీను, వేముల కృష్ణారావు, కర్రి కమలాకర్, దొంతు మాధవరావు, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం త్రీ టౌన్ లో... అడ్డగోలుగా అక్రమ కలప వ్యాపారం





**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

రైతు తన చేనులో పెంచుకున్న చెట్టును తన ఇంట్లో అవసరాలకు వాడుకుంటే నానా రకాలుగా హింసించే అటవీశాఖ అధికారులు వేల చెట్లను నరికి అక్రమంగా తమ సామిల్లు కు తెప్పించుకొని అక్రమ వ్యాపారం చేస్తున్న వ్యాపారులపై శీతకన్ను ప్రదర్శించడం పలు అనుమానాలకు తావిస్తోంది నగరంలో నామమాత్రం అనుమతులతో నడిపిస్తున్న వ్యాపారులు అందిన కాడికి దోచుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఖమ్మం, భద్రాద్రి ,మహబూబాబాద్ సరిహద్దు జిల్లాల్లో వేలంపాట ద్వారా కొనుగోలు చేసిన టేకు కలపను,ఎగిసే కలపను, నార వేప కలపను నామమాత్రపు వేలంపాట పాడి అందిన కాడికి దోచుకుంటున్నారు.100 చెట్లకు అనుమతులు తీసుకొని 500 నుంచి 600 చెట్లకు అనుమతులు లేకుండానే సామిల్లులకు తెప్పించుకొని లాభాపేక్షన చేస్తున్నారు.అటవీశాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. సంబంధిత అధికారులు నెలవారి మామూలు తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అటవీ శాఖ అధికారులతో కుమ్మక్కు కావడంతో పలుకుబడి ఉన్న సామెల్లులకే జీరో కర్ర వస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి ఖమ్మం 3 టౌన్ ఏరియాలోని టింబర్ డిపోలలో సంఘానికి సంబంధించి ఇద్దరు వ్యక్తులు చక్రం తిప్పుతూ ఆడింది ఆట పాడింది పాటగా అందిన కాడికి దోచుకుంటున్నార ని ప్రచారం జరుగుతోంది. ఒక వాహనం అనుమతి తీసుకొని, పదుల సంఖ్యలో వాహనాల్లో కలప తరలిస్తున్నారు. జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న ఇల్లు, భవనాలు,బహుళ అంతస్తుల భవనాల వ్యాపారులను, బిల్డర్ లను అనుమతుల పేరిట అందిన కాడికి దోచుకుంటున్నారని ఆరోపణలున్నాయి. మంచి పేరున్న జిల్లా అటవీ శాఖ అధికారి తన శాఖలో అక్రమార్కుల పై కొరడా జులిపించాలని ప్రజల కోరుతున్నారు.

# క్షతగాత్రులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

బోనకల్ గ్రామ సమీపంలో ఎన్ఎస్పి కెనాల్ వద్ద శుక్రవారం వ్యవసాయ కూలీల ట్రాక్టర్ బోల్తా పడ్డ ఘటనలో తీవ్రంగా గాయపడి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను శనివారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రులందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాసంగలపాటి కోటేశ్వరరావు, అంతోటి వెంకటేశ్వర్లు, యార్లగడ్డ కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు



మరీదు శ్రీనివాసరావు, బోనకల్ శివాలయం చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాసరావు, షేక్ గఫూర్, తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరనున్న తుమ్మల మరో హామీ



సూర్య ప్రతినిధి, ఖమ్మం

త్రీ టౌన్ ప్రాంతానికి ఐకానిక్ సింబల్ గా ఉన్నటువంటి మూడు బొమ్మల సెంటర్ లోగల చారిత్రాత్మక విగ్రహాలను గత పాలనలో తొలగించి ఆ ప్రదేశంలో మరొక బొమ్మను ఏర్పాటుచేసి ఆ ప్రాంత ప్రజల మనోభావాలు దెబ్బతీయటమే కాక ఎంతో చరిత్ర కలిగిన ఆ సెంటర్ యొక్క చరిత్రని చేరిపివేశారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చాక చరిత్రపుటల్లో చేరిపివేయబడిన ఆ ప్రాంతవాసుల మనోభావాలను గౌరవించి, మూడు బొమ్మల సెంటర్ లో తిరిగి మూడు బొమ్మలు ఏర్పాటు చేయటం కొరకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.దానిలో భాగంగా శనివారం తుమ్మల అనుచరగణం పాత మూడు బొమ్మల సెంటర్ లో తిరిగి మూడు బొమ్మలు ప్రతిష్టించేలా ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది సానుకూలంగా స్పందించిన కమిషనర్ అతి త్వరలోనే పనులు ప్రారంభించడం కొరకు అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు,కార్పొరేటర్ కమర్తపు మురళి ఆధ్వర్యంలో3టౌన్ కార్పొరేటర్లు కొప్పెర ఉపేందర్ సరిత, గజ్జిల్లి విజయలక్ష్మి వెంకన్న నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కలవకుంట్ల గోపాల్ రావు, నీలం కృష్ణ గ,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజడ్ల సత్యనారాయణ,కాంగ్రెస్ నాయకులు బొమ్మ ఉదయ్,వల్లేపు ఉపేందర్ (లక్కీ), నల్లపు శ్రీను,పత్తికొండ శీను, ధనాల రమణ,సాదె శంకర్ గ,తోళ్ళ రాకేష్ తుపాకుల మధు తదితరులు పాల్గొన్నారు.

# మమ్ములను పట్టించుకునే నాధుడే లేడా...

-అధ్వానంగా రోడ్డు - పట్టించుకోని కాంట్రాక్టర్.

-కానరాని సంబంధిత శాఖ అధికారులు.

-కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా..



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

మండల పరిధిలోని మర్లపాడు పాతూరు ఉన్నత పాఠశాల నుండి ప్రధాన రహదారి మర్లపాడు నాలుగు రోడ్ల కూడలి వరకు సుమారు రెండు కిలోమీటర్లు పెద్ద పెద్ద గుంటలు పడి రహదారిపై వెళ్లాలంటేనే భయమేస్తుందని గ్రామస్తులు, పాఠశాల విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. శనివారం గుంటల మయమైన రహదారిపై పాఠశాల విద్యార్థులు గ్రామస్తులు కలిసి రోడ్డు బాగు చేయాలంటూ రోడ్డుపై బైఠాయించి తమ నిరసన వ్యక్తం చేశారు. ప్రతిరోజు నేషనల్ హైవే కి చెందిన, ఇతర ప్రాంతాల్లో రోడ్డు పనులు కువెళ్లే టిప్పర్లు పదుల సంఖ్యలో తిరగటం వల్ల దుమ్ము ధూళి తోపాటు నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, ఉన్నత పాఠశాలకు చదువుకునేందుకు వస్తున్న విద్యార్థులు సైకిళ్లపై ఆ రహదారి వెంట పాఠశాలకు రావాలంటే తల్లిదండ్రులు భయాందోళనతో తిరుగుతున్న టిప్పర్ల వల్ల ఎప్పుడు ఏం జరుగుతుందోనని విద్యార్థులు ఇంటికి వచ్చేంతవరకు భయాందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు తల్లిదండ్రులు అంటు న్నారు. పెద్ద పెద్ద కుంటలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్న సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్ గాని పట్టించుకోవడంలేదని తమకు న్యాయం జరిగేంత వరకు రోడ్డుపై బైఠాయించి నిరసన చేస్తామని గ్రామస్తులు తెలిపారు.

# వాణిజ్య బకాయిదారులకు రెడ్ నోటీసులు



సూర్య ప్రతినిధి, ఖమ్మం

నగరంలో ఇంటి పన్ను వసూళ్ల స్పెషల్ డ్రైవ్ గాంధీ చౌక్ వాణిజ్య ప్రాంతంలో శుక్రవారం రెండో రోజు కొనసాగింది. రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బిల్ కలెక్టర్లు లు కలిసి ప్రతి షాపుకు వెళ్లి ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ లు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.బకాయి దారులకు రెడ్ నోటీసులు జారీ చేశారు. ట్రేడ్ లైసెన్స్ లేకుండా, రెన్యువల్ చేసుకోకుండా వుంటే, షాపులను సీజ్ చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు.నగర ప్రజలు సకాలంలో ట్రేడ్ లైసెన్స్ లు, ఇంటిపన్నులు చెల్లించి నగర అభివృద్ధి కి తోడ్పడాలని వారు విజ్ఞప్తి చేశారు.జీవో నెంబర్ 131 135 ప్రకారంఎల్ఆర్ఎస్ 2020 లో అప్లై చేసుకున్న దరఖాస్తులు 2025 మార్చి 31 లోపు అన్నిటిని పూర్తిచేయాలని తెలంగాణ గవర్నమెంట్ ఆదేశాలు ఇవ్వడం జరిగినదిదీని ప్రకారంగా ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయం నందు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగినది ఇందులో ఫీజు ఇంటిమేషన్ పొందినవారు వారు 2025 మార్చి 31 లోపు చేసి ఫీజు పే చేసి ప్రొసీడింగ్ పొందగలరు ప్రాసెస్ చేయని వాటిని ప్రాసెస్ చేయించుకోగలరు 2025 మార్చి 31 చివరి గడువు తేదీ.

# వెల్ఫేర్ బోర్డు సేవలు కార్మికులకు అందించాలి - సీఐటీయూ



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు సేవలో తక్షణమే అందించాలని పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కారం చేయాలని వెల్ఫేర్ బోర్డు లోని భవన నిర్మాణ కార్మికుల నిధులను పక్కదారి పట్టించకుండ, కార్మికుల కు ఉపయోగించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు డిమాండ్ చేశారు. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల జనరల్ బాడీ సమావేశం యూనియన్ అధ్యక్షుడు గుడిమెట్ల బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని, వెల్ఫేర్ బోర్డులోని ఎనిమిది వేల కోట్ల రూపాయలను పక్కదారి మళ్లించడం కోసం చేసే ప్రయత్నం మానుకోవాలని అన్నారు. నేటి వరకు పెండింగ్ లో ఉన్న వేల దరఖాస్తులను తక్షణమే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. పేద కార్మికుల నుండి వసూలు చేసిన సభ్యత్వ రుసుములు, చెస్సు ద్వారా లక్షలాది రూపాయల్లో వసూలు చేసిన కార్మిక శాఖ, కార్మికులకు ఉపయోగపడేలాగా ఉండాలే కానీ, పాలకులు వారి ఇస్టానుసారం గా వ్యవహరించడం సరికాదని ఆయన అన్నారు. ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అన్నారు. కార్మికులకు రేషన్ కార్డులు అందించాలని, 58 సంవత్సరాల నుండిన భవననిర్మాణ కార్మికులకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గుడిమెట్ల బాబు, షేక్ చిన్న రజి, మస్తాన్, జి.వెంకటేశ్వరావు, నాగేశ్వరరావు, వి.వెంకట్రామిరెడ్డి, తడికమల్ల. శేషగిరి,మరకల ఆనందరావు, అప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు ఉపయోగపడేలా లేదు

-బడ్జెట్లో అంకెలు గారడి తప్ప మరేమీ లేదు

-కేంద్ర బడ్జెట్ పై కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

భారతదేశంలో 2025 సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్ రాజకీయ బడ్జెట్ గానే ఉంది తప్పితే ప్రజలకు ఉపయోగపడేలా లేదని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఒక సమావేశంలో మాట్లాడుతూ...బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలిస్తుంది ప్రతిసారి ప్రవేశపెట్టే బడ్జెట్ రాజకీయ కోణంలోనే ప్రవేశపెడుతున్నారు తప్పితే ప్రజలకు ఉపయోగపడే విధంగా సంస్కారాలు తీసుకురాలేకపోతున్నారన్నారు. ఆనాడు నెహ్రూ కానుంచి మన్మోహన్ సింగ్ వరకే ప్రధానులుగా ఉన్నప్పుడు దేశ ఆర్థిక విధానం ఏంటి ఈనాడు దేశ ఆర్థిక విధానం ఎలా ఉన్నది అంటే ఈ దేశంలోని బిజెపి పరిపాలన విధానం రాజ్యాంగాన్ని కూని చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తూ అనేక సంస్కారాలు తీసుకొస్తుంది తస్మాత్ జాగ్రత్త అని అన్నారు .మీ స్వలాభాల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు ఉపయోగపడదు ప్రజలకు ఉపయోగపడే పనులు చేయమని అన్నారు. ఈనాడు మీరు ప్రవేశపెట్టిన బడ్జెట్ లోని అంకెల గారడి తప్పితే మరి ఏమిటి ఆగపడట్లేదని ఇలాంటి బడ్జెట్ని ఈ దేశంలో ఎన్నడూ ప్రవేశపెట్టిన అట్టు చరిత్ర లేదు మీ పరిపాలన ఆ విధంగా కొనసాగుతుందని ఇప్పటికైనా ఆలోచించే ప్రజలకు ఏం కావాలో ప్రజలు ఏం కోరుకుంటున్నారో దేశ అభివృద్ధి ఎలా జరుగుతుందో దేశ ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా చేస్తే బలపడుతుందో మేధావులతో సమావేశం నిర్వహించే బడ్జెట్ రూపొందించాలి కానీ ఆర్ఎస్ఎస్ భావజాలంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా బడ్జెట్ను రూపొందిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు దీని కచ్చితంగా ప్రజలు బుద్ధి చెప్తారు తస్మా జాగ్రత్త అని బిజెపి నాయకులకు ప్రధాన మంత్రికి ఆర్థిక మంత్రికి హోంమంత్రి ని హెచ్చరించారు. తస్మాత్ జాగ్రత్త మీ ఆటలు కొనసాగవని ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పరిపాలన పార్టీ అధికారంలోకి వస్తదనీ మీరు చేసిన తప్పులన్నిటిని వెలికి తీసే రోజు కచ్చితంగా వస్తుందన్నారు.

# క్షతగాత్రులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):

బోనకల్ గ్రామ సమీపంలో ఎన్ఎస్పి కెనాల్ వద్ద శుక్రవారం వ్యవసాయ కూలీల ట్రాక్టర్ బోల్తా పడ్డ ఘటనలో తీవ్రంగా గాయపడి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను శనివారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రులందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొసంగలపాటి కోటేశ్వరరావు, అంతోటి వెంకటేశ్వర్లు, యార్లగడ్డ కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మరీదు శ్రీనివాసరావు, బోనకల్ శివాలయం చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాసరావు, షేక్ గఫూర్, తదితరులు పాల్గొన్నారు.



# సుందరమయంగా కలెక్టరేట్ ఆవరణ

**-గ్రీనరీ పెంపు, గార్డెనింగ్ తో సరికొత్త రూపును సంతరించుకున్న కలెక్టరేట్**

**-జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో కలెక్టరేట్ లో పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం**















**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పచ్చదనం పెంపుకు చర్యలు తీసుకుంటూ ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా గార్డెనింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక శ్రద్ధతో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటులో భాగంగా పూలు, అలంకరణ, వివిధ రకాల మొక్కలను నాటడం జరిగింది. కలెక్టరేట్ లోని ఫౌంటెన్ చుట్టూ, ఆవరణ చుట్టూరా అలంకరణ మొక్కలను నాటడంతో పాటు పూల మొక్కలను కుండీలలో కార్యాలయం ముందు భాగంలో ఉంచడం జరిగింది. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద ఏర్పాటు చేసిన గార్డెనింగ్ లో, పూల కుండీలలో కలెక్టరేట్ కు వచ్చే సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచేలా పోయిన్సెట్టియా రెడ్, మినీ ఇగ్జొర, టోపియరీ - ఫికస్ బ్లాక్, అరెకా పామ్, సైకస్, పెన్సిల్ పెయిన్, హెలికోనియా ఆరంజ్, కోలియస్ రెడ్, బ్లాకు ఏరాంతమం, దేనేలియ వేరిగేటేడ్, ట్యూబ్ రోజ్ -డబల్ ఫ్లవర్, ట్యూబ్ రోజ్ సింగిల్ ఫ్లవర్, లెమన్ గ్రాస్, క్రీపర్, ఆగ్లోనియ, చైనా బాక్స్, క్రైసాంతిమం, హైబ్రిడ్ రోజ్, రాయల్ పామ్, గోల్డెన్ దురంత, రాదర్ మాచెర వంటి రకాల దాదాపు 12 వేలకు



పైగా మొక్కలను ఏర్పాటు చేశారు. కలెక్టరేట్ భవనం మధ్యలో అందమైన ఆకృతిలో పచ్చిక పూల మొక్కలను ఫౌంటేన్ చుట్టూ అద్భుతంగా నాటడం జరిగింది. ఈ గార్డెన్ తో జిల్లా కలెక్టరేట్ సరికొత్త రూపును సంతరించుకుంది. సమీకృత జిల్లా కలెక్టరేట్ వద్ద గార్డెనింగ్ తో పాటు కలెక్టర్ ఛాంబర్ ప్రక్కన, ప్రవేశం దగ్గర, కార్యాలయాల వద్ద కుండీలలో మొక్కలను అధికారులు ఏర్పాటు చేశారు.

## జీపి కార్మికుల జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**-పాయంవెంకన్న, లక్ష్మణ్.**



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-**
నేడు పాల్వంచలో జరుగనున్న తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్, టియుసిఐ మహాసభలను జయప్రదం చెయ్యాలని మండలంలోని సుభాష్ నగర్ కొమరారం గ్రామపంచాయతీ కార్మికుల మస్టర్ అడ్డా వద్ద శనివారం టియుసిఐ జిల్లా నాయకులు పాయం వెంకన్న, రాష్ట్ర నాయకులు లక్ష్మణ్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీల్లో 60 వేలమంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. 2021 సంవత్సరం పిఆర్సీ నివేదిక ప్రకారం అన్నిరంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ముప్పై శాతం పిటిమెంట్ అమలుకోసం రాష్ట్ర ప్రభుత్వం జీఓ నంబర్ 60 ను విడుదల చేసిందని వారు తెలిపారు. రాష్ట్రంలో మున్సిపాలిటీలలో విధులు నిర్వహిస్తున్న నైపుణ్యం కలిగిన వారికి 24,500, సెమిస్కిల్డ్, అన్ స్కిల్డ్ పారిశుధ్య కార్మికులకు 22,100, 16,600 రూపాయలు వేతనాలను అమలు చేసారని వెల్లడించారు. గ్రామ పంచాయితీల్లో జీవో 60 అమలు చేయక పోవడంతో నెలకు 9,500 రూపాయల తక్కువ వేతనం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులను విస్మరించడంతో తగిన బుద్ధి చెప్పారని, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు పనిభద్రత కల్పించాలని న్యాయమైన వేతనాలను అందించాలన్నారు. డంపింగ్, యాడ్లలో, పల్లె ప్రకృతి వనంలో తొలగించిన కార్మికులను వెంటనే పని లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారు గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులందరినీ ఆన్లైన్లో నమోదు చేసి వేతనాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ సమస్యల సాధన కోసం ఫిబ్రవరి 2 న పాల్వంచ కేంద్రంలో జిల్లా మహా సభలను జరుపుతున్నామని ఈ మహాసభలకు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి, సి పి ఐ (ఎం ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, టి యు సి ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధుసూదన్ రెడ్డి, యాకుబ్ షావలి, హాజరౌతారన్నారని తెలిపారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచా యతీ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభల కు కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి మహాసభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గోపి, కమల రాంమ్ చంద్, రాజాలు, పెద్దులు, వీరస్వామి, మోకాల రమేష్, చిట్టిబాబు, సోనెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ అద్భుతం

**-బిజెపి జిల్లా మాజీ కన్వీనర్ నాళ్ల సోమ సుందర్**



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-**
2025-26 కేంద్ర బడ్జెట్ అద్భుతంగా ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ కన్వీనర్ నాళ్ల సోమసుందర్ అన్నారు. రూ12 లక్షల వరకు ఆదాయం పన్ను లేదని, తద్వారా మధ్యతరగతి, వేతన జీవులు ఊరట పొందారని, రైతులకు రుణ పరిమితి 3లక్షల నుండి 5లక్షలకు పెంచటం హర్షనీయమని, రైతులను సంతృప్తి పరిచే చర్యలో బాగంగ కిసాన్ ధన్ దాన్య యోజన ద్వారా గ్రామీణ రైతంగానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. సామాన్యులకు కూడా విమాన చార్జీల అందుబాటులోకి తెచ్చి, విమానాశ్రయాలను కొత్తగా నిర్మంచటం ప్రశంసనీయం. దూరదృష్టిగల సమర్ధమైన నాయకుడు ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ. స్వాతంత్ర్య భారత చరిత్రలో బడ్జెట్ నిలిచిపోతుందని సోమ సుందర్ అన్నారు.

## పిఎస్ సిడబ్ల్యూయు రాష్ట్ర అధ్యక్షులుగా ఎస్కే యాకూబ్ షావలి, ప్రధాన కార్యదర్శిగా తోకల రమేష్ ఎన్నిక





**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-**
ఇటీవల ఇల్లందులోని ఎల్లన్న భవన్ లో నిర్వహించిన ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) రాష్ట్ర మహాసభలో పి ఎస్ సి డబ్ల్యూ యు రాష్ట్ర అధ్యక్షులుగా షేక్ యాకుబ్ షావలి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తోకల రమేష్ ఎన్నిక కాగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ఎంపికయ్యారు. అనంతరం ఈ మహ సభలో 21 మందితో నూతన కార్యవర్గాన్ని నియమించారు. సంఘం గౌరవఅధ్యక్షులుగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్యను ఎన్నుకోగా రాష్ట్ర అధ్యక్షులుగా షేక్ షావలి ఇల్లందు ప్రధాన కార్యదర్శిగా తోకల రమేష్ గోదారి గని ఉపాధ్యక్షులు గారు మధుసూదన్ రెడ్డి మణుగూరు సహాయ కార్యదర్శిగా పెద్ద బోయిన సతీష్ కొత్తగూడెం కోశాధికారిగా సి ఇ వై పుల్లయ్య సత్తుపల్లి ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పాయ వెంకన్న ఇల్లెందు శరత్ సత్తుపల్లి కార్యవర్గ సభ్యులుగా శంకర్ సంజీవరెడ్డి పులిపాక రాజేందర్ మాట్ల సమ్మయ్య దేవి జానీ అశోక్ రాజశేఖర్ మరియా ఎం చంద్రశేఖర్ శంకర్ కొత్తపల్లి రఘు సంజీవ్లతో పాటు మొత్తం 21 మంది సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ మాట్లాడుతూ ఇల్లందు 24, వాటర్ సప్లై డిబ్లాక్, బెల్ట్ క్లీనింగ్ కార్మికుల 5 నెలల జీతాలు వెంటనే చెల్లించాలన్నారు. కేఓసి పైప్ లైన్ డిబ్లాక్ బెల్ట్ క్లీనింగ్ టెండర్లను పిలిచి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. వేతనాల పెంపుకై సింగరేణి వ్యాప్తంగా సమ్మెకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో కొన్ని తీర్మానాలు కూడా చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇల్లందులో గత ఐదు నెలలుగా, వాటర్ సప్లై బెల్టు క్లీనింగ్, కార్మికులతో పని చేయించుకుని జీతం చెల్లించలేదని, వెంటనే జీతాలు చెల్లించాలన్నారు. కార్మికులు వేతనాల పెంపుదలకై సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## శివాలయం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా, ఖమ్మం శివాలయం వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో, స్థానిక బ్రాహ్మణ బజార్ శివాలయం లో 11 మంది మహిళలచే కుంకుమ పూజలు నిర్వహించారు. శివాలయం క్లబ్ అధ్యక్షులు సుగ్గల శ్రీహరి, కార్యదర్శి కొదుమూరి భద్రయ్య మరియు కోశాధికారి వల్లాల యుగంధర్ లు కలిసి, పూజలో పాల్గొన్న మహిళలకు పండ్లు, గాజులు, జాకెట్ ముక్కలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివాలయం క్లబ్ మాజీ అధ్యక్షులు బ్రహ్మ దేవర రవీందర్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 02 ఫిబ్రవరి 2025

# సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

## -మండల న్యాయవాద సేవా సంఘం సత్తుపల్లి.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో అన్నిఇంజనీరింగ్ బ్రాంచీలు,డిప్లొమా, మాస్టర్ అఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్(యంబిఏ) విద్యార్థినీ, విద్యార్థులకు చట్టాలపై అవగాహన అనే అంశం పై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ వారి ఆదేశానుసారంగా సదస్సుకు ముఖ్యఅతిధిగా యం.శ్రీనివాస్ 6వ అడిషనల్ డిస్టిక్ సెషన్స్ జడ్జి సత్తుపల్లి పాల్గొని చట్టాలపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ న్యాయ అక్షరాస్యత , చట్టపరమైన అవగాహన కార్యక్రమం సమాజంలోని పేద మరియు వెనుకబడిన వర్గాలకు న్యాయ సేవలను కోరుకునే వారికి కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. చట్టపరమైన అవగాహన అనేది చట్టాల నిర్మాణంలో మరియు చట్ట పాలనలో పాల్గొనడాన్ని ప్రోత్సహించడంలో సహాయపడు తుందని కోర్టుల్లో తీర్పును వెలువరించే ముందు అనేక అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, పరిశోధించి కూలంకుషంగా, వివరణతో కూడిన తీర్పులను వెలువరించటం జరుగుతుంది. అంతేకాకుండా చట్టం ముందు అందర సమానులే అనే భావనతో సామాన్య వ్యక్తీ నుంచి ఉన్నత శిఖరాలను అధిరోహించిన వ్యక్తుల వరకు చట్టం ముందు సమానులే కోర్టు పరిధిలోని జడ్జిలకు వివిధ రకాల అధికారాలను కలిగి ఉంటారని వారు తమ పరిధిని మించి తీర్పులు వెలువరించడం కుదరదని న్యాయ శాఖలో అనేక అంశాలు కూలంకుషంగా, సూక్ష్మంగా, మరియు సూక్ష్మస్థాయిలో పరిశీలన చేసిన తరువాతనే జడ్జిలుగా తమ తీర్పులను వెలువరించడంతోపాటు వాటిపై పూర్తి వివరణ ఇస్తుంటామని చెప్పారు. ఒక సామాన్య వ్యక్తిగా చట్టం మీద అవగాహన లేక తెలియదు అని చెప్పటం కూడా తప్పుగానే ప్రకటించబడుతుందని భారత న్యాయ సంహిత చెప్తోంది. ముఖ్యంగా చట్టాలపై అవగాహన అనేది. ముఖ్యంగా ప్రభుత్వం వారి ఆదేశానుసారంగా కళాశాలలో విద్యార్థులు వీటిపై అవగాహన లేక విద్యార్థి దశలో ఉన్నారు కాబట్టి జీవితాన్ని ఎంజాయ్ చేయాలని ఉంటే తప్పులేదు కానీ ఎదుటి వారికి ఇబ్బంది కలగకుండా ఉండాలి. ఇష్టం వచ్చినట్లు చేయడానికి వీలుండదు అంతేకాకుండా విద్యార్థిగా టెక్నాలజీ నేర్చుకోవడం మంచిదే కానీ మీ తెలివితేటలు మంచి పనులకు ఉపయోగించడం ద్వారా మీరు సమాజానికి మేలు చేసినవారవుతారని చెప్పారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వూటుకూరి. శేషారత్న కుమారి మాట్లాడుతూ విషసంస్కృతిని కఠినంగా అణచివేయా ల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.కళాశాల సెక్రటరీ &కరస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి ,ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన గౌరవ యం.శ్రీనివాస్ 6వ అడిషనల్ డిస్టిక్ సెషన్స్ జడ్జి సత్తుపల్లి , సత్తుపల్లి న్యాయ సిబ్బంది, కళాశాల ఎన్ యస్ యస్ విభాగం, అన్నిఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు, కళాశాల యంబిఏ విభాగాధిపతి డియన్ వి.కృష్ణారెడ్డి , విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి

## -ఎంపీడీవో వెంకటేశ్వర్లకు వినతి పత్రం అందజేసిన జేఏసీ నాయకులు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

ఉపాధి హామీ విభాగంలో పని చేస్తున్న ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ఉపాధి హామీ ఉద్యోగుల జేఏసీ ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్ ఆధ్వర్యంలో పెన్డౌన్ కార్యక్రమం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ మేరకు శనివారం ఎంపీడీవో వెంకటేశ్వర్లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ఉపాధి హామీలో పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు, క్షేత్ర సహాయకులు, ఇతర సిబ్బందికి మూడు నెలలుగా వేతనాలు రావడం లేదని అన్నారు. దీంతో నిత్యావసర సరుకులు కొనుగోలు చేయలేక, ఈఎంఐలు చెల్లించలేక, పిల్లల ఫీజులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుకోసం సెలవులు లేకున్నా నిరంతరం పని చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయలని కోరారు. మంత్రి సీతక్క పేస్కేల్ ఇస్తున్నట్లు ప్రకటించి నేటికీ అమలు చేయడం లేదని వాపోయారు. పెండింగ్ జీతాలు చెల్లించి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏ పి ఓ సూదిని జానకిరామిరెడ్డి, జె ఇ బొల్లెద్దు విజయ్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ లు రేలచర్ల అనిల్ కుమార్, బోడేపూడి వాణి, గుజ్జర్లపూడి శాంతయ్య, కంప్యూటర్ ఆపరేటర్ లు సుగ్గల గిరీష్, అదరం సుజాత లు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం

**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:**

పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి రమేష్ శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు పదో తరగతి విద్యార్థులకు 38 రోజులు పాటు అల్పాహారం అందించేందుకు నిర్ణయించిందన్నారు. ఈ మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా అల్పాహారం అందజేశారు. పదవ తరగతి విద్యార్థులు ఉదయం నుండి సాయంత్రం వరకు పాఠశాలలోనే ఉండవలసి ఉండగా అల్పాహారాన్ని అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ జీవీఎస్ నారాయణ,పాఠశాల ఉపాధ్యాయులు జి వెంకటలక్ష్మి, రాఘవరావు, శ్రీధర్, కస్తూరి, విజయలక్ష్మి, పుల్లయ్య, శంకర్రావు ,వర్జినియా రాంబాబు నరసింహారావు సులోచన భీమ్ సింగ్ వీరయ్య కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



# బస్సు సర్వీసు పొడగించాలని వినతి

## -వెంటనే స్పందించిన ఆర్టీసీ అధికారులు




**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

ప్రయాణికుల సౌకర్యార్థం ఖమ్మం నుండి బోనకల్ మీదుగా గార్లపాడు వరకు నిత్యం వచ్చే బస్సు సర్వీసును లక్ష్మీపురం వరకు పొడిగించాలని టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మనేని కృష్ణ ఖమ్మం ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్ కుమార్ ను శనివారం కోరారు. గోవిందాపురం ఎల్, లక్ష్మీపురం గ్రామాలకు చెందిన బస్సు సర్వీసు సౌకర్యం లేక ప్రయాణికులు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం వినతిపత్రం సమర్పి ంచారు. వెంటనే స్పందించిన ఆర్టీసీ అధికారులు సోమవారం నుండి ఖమ్మం నుండి బోనకల్ మీదుగా గార్లపాడు వరకు వస్తున్న బస్సు సర్వీసును గోవిందాపురం ఎల్,లక్ష్మీపురం వరకు పొడిగిస్తున్నట్లు హామీ ఇచ్చారు. బస్సు సర్వీసు పొడిగింపునకు కృషిచేసిన రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ అధికా రులను కలిసిన వారిలో నాయకులు వజ్రాల సత్యనారాయణ, కళ్యాణపు నాగేశ్వరావు తదితరులు ఉన్నారు.

# ఐ సి డి ఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని తక్షణమే కామేపల్లి మండల కేంద్రానికి తరలించాలి

## - మాస్ లైన్ కార్యదర్శి ఎన్ వి రాకేష్ డిమాండ్.



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కామేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని కామేపల్లి మండల కేంద్రానికి వెంటనే తరలించాలని కామేపల్లి కారేపల్లి సంయుక్త మండలాల మాస్ లైన్ కార్యదర్శి ఎన్ వి రాకేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామేపల్లి మండల కేంద్రంలో ఉండాల్సింది ఉండగా ఆ కార్యాలయాన్ని విరుద్ధంగా అధికారులు వేరే వేరే ప్రాంతాలలో కొనసాగించటం జరుగుతుందని అన్నారు. అధికారులకు అనుకూలంగా ఉండేందుకు గత కొంతకాలంగా కొత్త లింగాల్లో నిర్వహించి అనంతరం పండితపురంలో ఆకార్యాలయం అద్దెభవనంలో కొనసాగిస్తున్నారు. అధికారులకు ఖమ్మం నుండి అందుబాటులో ఆ కార్యాలయం ఉండేందుకు వారు అనుకూ లంగా చూసుకుంటున్నారు తప్ప నిబంధనల ప్రకారం కామేపల్లి మండల కేంద్రంలోని కొనసాగించాల్సి ఉంది .నిబంధనలకు విరుద్ధ ంగానే ఆ కార్యాలయంను అధికారులకు అనుకూలంగా మలుచుకోని కొనసాగిస్తున్నారు. ఈ ప్రాజెక్టు కార్యాలయం కామేపల్లి కారేపల్లి ఏనుకూరు మండలాలకు సంబంధించిన ప్రాజెక్టు కార్యాలయం కామేపల్లి మండల కేంద్రంలోలోనే కొనసాగాలి.మండలకేంద్రంలో బీసీ వసతి గృహం గత కొంతకాలంగా ఖాళీగా ఉన్నది. అదే కాకుండా కామేపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం పక్కన ప్రభుత్వ భవనం ఖాళీగా ఉన్నది. అయినా కూడా వాటిని ఉపయోగించుక ోకుండా కిరాయి అధే భవనంలోనే కొనసాగిస్తూ ఖమ్మం కి దగ్గర్లో అందుబాటులో ఉండే విధంగా పండితాపురంలో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం సరైనది కాదని అన్నారు సంబంధిత అధికారులు జిల్లా అధికారులు వెంటనే స్పందించి ఆ కార్యాలయాన్ని తక్షణమే మండల కేంద్రానికి తరలించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

# గ్రామపంచాయతీ కార్యాలయానికి ఫ్రీజర్ బాక్స్ అందజేత

**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామానికి చెందిన కీర్తిశేషులు కూరాకుల లక్ష్మయ్య,శేషమ్మ జ్ఞాపకార్థం కుమారుడు కూరా కుల రమేష్ గ్రామపంచాయతీ కార్యాలయానికి శనివారం సుమారు 60 వేల రూపాయల విలువచేసే ఫ్రీజర్ బాక్స్ ను అందజేశారు. ఈ ఫ్రిజ్ ను ఆ గ్రామ పెద్దలు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అందజే శారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఫ్రీజర్ బాక్స్ గ్రామస్తులకు ఎంతో ఉపయో గపడుతుందని అన్నారు. గ్రామంలో పేదవారు,గ్రామస్తులు ఫ్రీజర్ బాక్స్ ను ఉపయోగిం చుకోవాలని ఆయన కోరారు. చనిపోయిన వ్యక్తులు ఆఖరి నిద్ర అనే పేరుతో బాక్స్ ను అందించడం ఎంతో సంతోషమన్నారు. తన తల్లి ప్రధమ సంవత్సరీకం రోజున గ్రామపంచాయతీ కార్యాలయానికి ఫ్రీజర్ బాక్స్ ను అందజేసిన కూరాకుల రమేష్ ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భూక్యాలాలు, పటాన్ మజీద్ ఖాన్, వేలప్రోలు వరిశంకర్ ప్రసాద్, శెట్టిపల్లి నరేష్, జయరాం, మానుకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ & ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఈరోజు తెలంగాణ భవన్ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు భారత రాష్ట్ర సమితి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ & బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, ఉన్నం బ్రహ్మయ్య, కనగాల వెంకటరావు, నాయకులు ముత్యాల వేంకటప్పరావు, బొమ్మెర రామ్మూర్తి, బలుసు మురళీకృష్ణ, పగడాల నరేందర్, నెమలికొండ వంశీ, అంబేద్కర్ &తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## -కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య తెలిపారు శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో జరిగిన విలేకర్ల సమావేశం లో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య మాట్లాడుతూ, సండ్ర వెంకట వీరయ్య కు ఇప్పుడు మాదిగ జాతి గుర్తుకు వచ్చిందా లేక స్థానిక సంస్థల ఎన్నికల కోసం కులం గురించి మాట్లాడుతున్నారో అర్థం కావటం లేదనీ విమర్శించారు.ఎస్సిల ఏబీసీడీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది అని దానికి సాక్ష్యం సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే అసెంబ్లీలో మా ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేశారనీ దాని కొనసాగింపుగా ఏక సభ్య కమిషన్ ను నియమించి న్యాయ పరంగా ఎలాంటి చిక్కులు లేకుండా చేయటమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.మాదిగ ఏబీసీడీ అమలు చేసి తీరుతుందని,మా కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ కి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది అని తప్పకుండ అమలుచేసి తీరుతుందన్నారు.మీరు 10 సంవత్సరాలు అధికారం లో ఉండి ఏమి చేశారు అని ప్రశ్నించారు .మాదిగ జాతి కానీ దళితలు కానీ, మాదిగ మంత్రి లేకుండా చేసిన పార్టీ మీ పార్టీ ఆ రోజు మాదిగ జాతి గుర్తుకు రాలేదా, మాదిగ ఉప ముఖ్య మంత్రి తాటికొండ రాజయ్య ను తొలగించినప్పుడు మాదిగ జాతి గుర్తుకు రాలేదా? మాజీ ఎమ్మెల్యే కి, ఎస్సీ కార్పొరేషన్ అసలు ఉందో లేదో తెలియదు మీ ప్రభుత్వం లో, ఒక్క దళితడు కి కూడా లోన్స్, ఇండ్లు ఏమి ఇవ్వలేదన్నారు. దళితులకు మూడు ఎకరాలు ఇస్తా అని ఒక్క ఎకరం కూడ ఇవ్వలేదనీ అప్పుడు మీరు ఏమి చేశారు, అప్పుడు జాతి ఏమైందనీ ప్రశ్నించారు.దళిత బంధు కూడా ఆ రోజు మరియమ్మ లాక్ అప్ డెత్ జరిగితే అప్పుడు సి .ఎల్.పి నాయకులుగా భట్టి విక్రమార్క పోరాటం చేస్తే దళిత బంధు వచ్చిందనీ, మీరు గాని మీ పార్టీ నాయకులు పోరాటం చేస్తే రాలేదన్నారు. మాదిగ జాతి ఎక్కువ ఉన్న నియోజకవర్గం లో మీరు మాదిగ అయివుండి కూడా మీరు ఓటమి పొందారు అంటే సత్తుపల్లి లో కాంగ్రెస్ పార్టీ కి మాదిగ జాతి ఓట్లు వేసి గెలిపించారనీ, ఇప్పుడైనా మీకు అర్థం కావాలి కదా అని అన్నారు .మాదిగ జాతి కాంగ్రెస్ పార్టీ వైపు ఉంది అని ఇప్పుడు మీరు కొత్తగా కాంగ్రెస్ పార్టీ నీ మాదిగ జాతి నుండి వేరు చేయాలనే మీ మాటలను మాదిగ జాతి నమ్మదని, మిమ్మల్ని మీ పార్టీ నీ నమ్మరు అని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల లో జిల్లా లో కాంగ్రెస్ పార్టీ కే దళితలు మాదిగలు ఓట్లు వేసి భట్టి విక్రమార్క, శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు , పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ నాయకత్వం లో అత్యదిక సీట్లు గెలుస్తామని తెలిపారు. ఈ సమావేశంలో దళిత నాయకులు వంగూరి రవి, కొలికపంగు సుదర్శన, తోళ్ళ రాకేష్, కుక్కల నరేష్, కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, గుడిబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కల్లూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

**- సత్తుపల్లి చరిత్ర వెలుగుతుంది**

**- సండ్ర కు చౌకబారు విమర్శలు తగవు**

**- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు స్పష్టీకరణ**



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 1 :**

సత్తుపల్లిలో ఎమ్మెల్యే రాఘమయి దయానంద్ దంపతుల చొరవతో అభివృద్ధి చరిత్ర వెలుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తెలిపారు కల్లూరులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎంసి మహిళా చైర్మన్ భాగం నీరజ మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు ఏనుగు సత్యంబాబు లక్కినేని కృష్ణ ఎస్కే యాకూబ్ అలీ తక్కిల పాటి ప్రసాదులు మాట్లాడారు సత్తుపల్లి నియోజకవర్గంలో 15 సంవత్సరాలు పాటుగా అధికారంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తన స్థాయిని విమర్శించి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ల పై చౌకుబారు విమర్శలు చేయటం తగదని వారు అన్నారు జిల్లాలో ముగ్గురు మంత్రులు తుమ్మల భట్టి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటుగా ఎమ్మెల్యే రాగమయి అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పేర్కొన్నారు పారదర్శకంగా అభివృద్ధి పనులు జరుగుతుండగా కమిషన్లు తీసుకుని పనులు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సండ్ర అవాస్తవమైన ఆరోపణలు చేయటం తగదని అన్నారు సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి కుటుంబం వైద్య వృత్తితో పాటుగా ఆశ స్వచ్ఛంద సంస్థను స్థాపించి ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు అందిస్తూ ఉన్నారని అన్నారు ఎమ్మెల్యే రాగమయి దంపతుల రాజకీయ అభివృద్ధిని చూసి ఓర్వలేక సండ్ర ఇంకా తాను అధికారంలో ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు విమర్శించారు ఇకనైనా తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకుని రాజకీయంగా హుందాక వ్యవహరించాలని వారు సండ్ర కు హేతువు పలికారు బిఆర్ఎస్ పాలనలోనే సత్తుపల్లిలో అభివృద్ధి పనుల్లో నాయకులు కమిషన్లు దండుకున్నారని వారు ఆరోపించారు ఎమ్మెల్యే దంపతులు కమిషన్లకు కక్కుర్తి పడాల్సిన అవసరం లేదని అన్నారు ఎమ్మెల్యే రాగమయిపై సండ్ర చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి పెద్దబోయిన శ్రీనివాసరావు విజయరావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వడ్డెరల అభివృద్ధికి రూ .వెయ్యి కోట్లు నిధులు కేటాయించాలి

**కామేపల్లిసూర్య మేజర్ న్యూస్**



వడ్డెరల అభివృద్ధికి రూ. వెయ్యి కోట్లు నిధులు కేటాయించాలని అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రాయల రమణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్త లింగాలలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శనివారం అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాయల రమణయ్య మాట్లాడారు. వడ్డెరలో బీసీ జాబితాలో ఉండడం కారణంగా విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాల్లో ఎంతో వెనుకబడి ఉన్నారని వడ్డెర్ల అభివృద్ధికి ఏకైక పరిష్కార మార్గం ఎస్టీ జాబితాలో చేర్చడమే అన్నారు. రాష్ట్రంలో 45 లక్షల మంది ఉన్న వడ్డేరులకు జనాభా ప్రతిపాదితన నామినేటె పదవులలో ప్రాధాన్యత కల్పించాలన్నారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హులైన వడ్డెర్ల అందరికీ తొలి దశలోనే అవకాశం కల్పించాలన్నారు. హక్కుల సాధనకు వడ్డెర్ల ఐక్యమత్యంతో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశానికి మండలంలోని పలు పంచాయతీలు చెందిన 500 మంది వడ్డేరులు హాజరయ్యారు. సంఘం నాయకులు వేముల వెంకటనారాయణ దేవండ్ల యాదగిరి, వేముల రాంబాబు, బత్తుల శ్రీనివాసరావు, రాయల కోటేశ్వరావు, చల్ల వీరన్న, మల్లయ్య ,నరసరావు పాల్గొన్నారుఅనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగాఎన్నుకున్నారుమండల అధ్యక్షుడిగా రాయల వీరన్న. జాస్తిపల్లి ఉపాధ్యక్షుడిగా పండితాపురానికి చెందిన చల్ల వీరన్న, మండల ప్రధాన కార్యదర్శిగా ముచ్చర్ల కు చెందిన చల్లా శ్రీరామ్ ను ఎన్నుకున్నారు.

# జాంబవవారసులం గ్రూపు ఆర్థిక చేయూత

**– ప్రమాదవశాత్తు చనిపోయిన కొలికపోగు సోమయ్య కుటుంబానికి 75 వేలు ఆర్థిక సహాయం**

**– ఎందరికో సహాయం చేస్తూ మానవత్వం చాటుకుంటున్న "జాంబవవాసులం" గ్రూప్**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఆపదలో ఉన్నవారికి మేమున్నామంటూ సాయం చేస్తూ ఎందరికో బాసటగా నిలుస్తున్న జాంబవవారసులం గ్రూపు. ప్రమాదవశాత్తు మరణించిన సోమయ్య కుటుంబానికి శనివారం జాంబవ వారసులం గ్రూపు సభ్యులు తమ గ్రూపు సభ్యులు ద్వారా సేకరించిన 75 వేల రూపాయలను అందజేశారు. వివరాల్లోకెళితే... ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన కొలికపోగు సోమయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించటం జరిగింది. అతనికి భార్య, ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. సోమయ్య జాంబవవారసులం గ్రూపులో సభ్యుడుగా ఉండటంతో ఆ గ్రూపులోని సభ్యులు అందరూ కలిసి తలా కొంత జమచేయగా వచ్చిన 75,000 రూపాయలను కల్లూరు లోని యూనియన్ బ్యాంక్ లో సోమయ్య కూతురు కొలికపోగు శ్రీతపస్వి పేరు మీద ఫిక్సడ్ డిపాజిట్ చేయటం జరిగింది. అట్టి బాండ్ పేపర్ ను శనివారం ఖమ్మంలోని సంఘ కార్యాలయంలో తహశీల్దార్ కోట రవికుమార్ చేతులమీదుగా సోమయ్య కుటుంబసభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోమయ్య కుటుంబ సభ్యులతో పాటు బొజ్జ గంగన్న, పేరెల్లి శ్రీను, కిన్నెర వెంకటేశ్వర్లు, తోటపల్లి జీవన్, కంచర్ల కర్నాకర్, కనకం సైదులు, మరికంటి కన్నారావు, కేదాస్ కృష్ణ, పెనుగూరి కోటేశ్వరరావు, ఆరెంపుల అంబేద్కర్, నెమలి కిషోర్, గురిజాల నరేష్, దాసరి చంద్రశేఖర్, తోళ్ల శ్రీను, పరిమల రాము, కోట జగదీష్, కాంపాటి ప్రభుదాస్, బాలమర్తి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా విగ్రహాల ఊరేగింపు

**–జలబిందెలతో మహిళలు భారీ ప్రదర్శన**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని కోనాయిగూడెం లో చిట్టి ఆంజనేయస్వామి దేవాలయం లో ధ్వజస్థంభం ప్రతిష్ట మహోత్సవం లో భాగంగా శనివారం ఆంజనేయస్వామి విగ్రహాలు,ధ్వజస్థంభం కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.మహిళలు ఆటా, పాటలతో గ్రామంలో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.ఆదివారం ప్రతిష్ఠించనున్న దృజస్థంభం కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు జలబిందెలతో బారీ ప్రదర్శన చేపట్టారు.జై శ్రీరామ,శ్రీ ఆంజనేయస్వామి నినాదాలతో గ్రామం మారుమోగింది.సాయంత్ర బలిహారణ కార్యక్రమం సందర్భంగా యువత కర్రలు పట్టుకుని కాపాలా కాచారు.ఈ కార్యక్రమంలో అర్చకులు ఇంగువ రామకృష్ణ.మాజీ సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ,గ్రామ పెద్దలు పగడాల సైదులు, తిగోళ్ల భాస్కర్ మేకల వెంకటేశ్వర్లు,కొచ్చర్ల శ్రీనివాసరావు, నాగేశ్వరరావు,కస్తాల నాగరాజు,తోట సురేష్, ఆనందరెడ్డి,చెరుకుపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పి ఎస్ సి డబ్ల్యూ యు (PSCWU)రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా అమర్లపూడి శరత్



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్,:** ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ( పి ఎస్ సి డబ్ల్యూ యు ) (టి యు సి ఐ అనుబంధం)రాష్ట్ర రెండవ మహాసభ ఇల్లందు పట్నం ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరిగిందని రాష్ట్ర కమిటీ లో సత్తుపల్లి నుంచి సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, కొత్తగూడెం రీజియన్ అధ్యక్షుడిగా అమర్లపూడి శరత్, రీజీయన్ కమిటీ సభ్యులుగా రమేష్, రవి, ప్రసాద్ ను ఎన్నుకోవడం జరిగిందని ప్రగశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి సి వై పుల్లయ్య తెలిపారు. సింగరేణి ప్రస్తారంగా పరిశ్రమంలో పనిచేస్తున్న 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు 56 డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నారని ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన శ్రమకు తగ్గ వేతనం ఇవ్వటం లేదని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్న రు .ఈ మహాసభలో కొన్ని తీర్మానాలు కూడా చేయడం జరిగింది. వేతనాల పెంపుదలకై సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. గైర్హాజరు పేరుతో విధిస్తున్న పెనాల్టీలను వెంటనే రద్దు చేయాలని, ప్రతి నెల 7వ తారీకు వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, నర్సరీ సులభ్ కోల్డ్ ట్రాన్స్పోర్ట్ లాంటి తదితర సెక్షన్లకు సీఎం పిఎఫ్ కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేతనాల పెంపదలకై తదితర సమస్యల పరిష్కారానికి సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులు సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగిందనీ వారు తెలిపారు.

## తాగునీటి కలుషితం కాకుండా చర్యలకు ఆదేశాలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి ని అందించేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది... మండలం లోని కొత్తకొత్తూరు, తిరుమలాపురం, నేలకొండపల్లి,నాచేపల్లి గ్రామాలలో శనివారం అధికారుల బృందం పర్యటించారు. ఆర్ డబ్ల్యుఎస్ డీఈఈ ఓం ప్రకాష్,ఎంపీడీఓ యం.యర్రయ్య, తహశీల్దార్ జె.మానిక్ రావు లు పరిశీలించారు. వాటర్ ట్యాంక్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు ట్యాంకులు ఎక్కి పరిశుభ్రత ను పరిశీలించారు.బ్లీచింగ్ కలిపే విధానం పంపు ఆపరేటర్ల ను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో తాగునీటి సమస్యలు,వాటి పరిష్కారం గురించి స్థానికులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు...వేసవి సమీపిస్తున్నందున్న ప్రజలు తాగునీటి సమస్యను అధిగమించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నటు పేర్కొన్నారు.తాగునీటి కలుషితం కాకుండా తగిన తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడ లీకులు లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తిరుమలాపురం తండలో మంచినీటి కోసం గ్రామస్తులు ఆందోళన చేయడంతో వాటి పరిష్కారం కొరకు వెళ్లి కృతనమే మార్గాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ,ఆయా పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రామదాసు జయంతి ఉత్సవాలు ప్రారంభం



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

పరమ భక్తగ్రేసరుడు కంచర్ల గోపన్న (భక్త రామదాసు) జయంతి ఉత్స వాలు ధ్యాన మందిరంలో ప్రారంభించారు.మూడు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలలో భాగంగా తొలి రోజు భద్రాచలం దేవస్థానం ఏఈవో బీ.రామకృష్ణ ప్రారంభించారు.అంతకు ముందు గోపూజ, మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో నగర సంకీర్తన చేశారు.అనంతరం నూతన ఆడిటోరియంలో రామదాసు సంకీర్తనలు, విష్ణు సహాస్రనామ పారాయణ,సంగీత కచేరీ కార్యక్రమాలు చేపట్టారు. నేలకొండపల్లి యువత ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రామదాసు విగ్రహాం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు,విద్వత్ కళాపీఠం ప్రతినిధులు రాధాకృష్ణమూర్తి,పెండ్యాల –గోపాలకృష్ణమూర్తి,వివిధ రాజకీయ పార్టీల నాయకులు జెర్రిపోతుల అంజి,బచ్చలకూరి నాగరాజా,మామిడి వెంకన్న జెరిపోతుల సత్యనారాయణ, మోర్ మల్లయ్య,సామాల కోటేశ్వరరావు,కడియాల నరేష్,ఆదాం,సాయి నవీన్, బాబి,రాచకొండ అయ్యప్ప, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో ఆకట్టుకున్న మాస్టర్ చెఫ్ కార్యక్రమం



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

స్థానిక– కవిరాజ్ నగర్ 13 వీధిలో గల నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థిని, విద్యారులు చే యాజమాన్యం మాస్టర్ చెఫ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏజీఎం ఎస్ రాంకీ, ఆర్ అండ్ డి స్వాతి లక్ష్మి, కోఆర్డినేటర్ వినోద్ లక్ష్మి, ఆర్. ఐ క్రాంతి కుమార్, ఆర్ఎస్టీ లక్ పతి హాజరయ్యారు మాస్టర్ చెఫ్ కార్యక్రమం భాగంగా తల్లిదండ్రులు స్వయంగా వారు చేసిన వంటకాలతో స్టాల్స్ ఏర్పాటు చేసి విచ్చేసిన రుచి చూపించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ అమ లౌధ్భవి మాట్లాడుతూ ఆహారంలో ఉండే పోషక విలువలు, వాటి వల న కలుగు ప్రయోజనాలు గురించి విద్యార్థులకు తెలియజేశారు. అదే విధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రోహిత్, ఏవో కిషోర్, పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## పంట నమోదు సమగ్రంగా ఉండాలి

**–జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య**

**–డిజిటల్ క్రాఫ్ట్ బుకింగ్ విధానాన్ని పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** పంట నమోదు సమగ్రంగా ఉండాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య అన్నారు. రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం క్లస్టర్ గణేశ్వరం గ్రామంలో శనివారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య డిజిటల్ క్రాఫ్ట్ బుకింగ్ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామస్థాయిలో, క్లస్టర్ స్థాయిలో పంటల నమోదు సమగ్రంగా ఉండాలని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రైతులు పండించిన పంటలు విక్రయాలకు ఈ పంట నమోదు కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక యాప్ ద్వారా డిజిటల్ క్రాప్ నమోదు ఎలా నమోదు చేస్తుందన్నది పరిశీలించారు. అనంతరం రైతులు సాగు చేసిన పెసర, మొక్కజొన్న పంటలను ఆయన ఏఈఓ శిరిణ్మయితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. మొక్కజొన్న పై కత్తెర పురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో టెక్నికల్ పవన్, ప్రత్యూష, ఏఈవో శిరిణ్మయి, రైతులు పాల్గొన్నారు.

## సి పి యం నేత మట్టూరుకు సెలవ్



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఫిబ్రవరి 1 :** మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన ప్రముఖ సి పి యం నేత మట్టూరు భద్రయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస తన నివాస గృహమైన లింగాలలో శనివారము మృతి చెందారు ఆయన సిపిఎం పార్టీలో సత్తుపల్లి డివిజన్ కమిటీ కార్యదర్శిగా యర్రబోయినపల్లి ,లింగాల గ్రామ సర్పంచ్ గా 25 సంవత్సరాలు పాటుగా ప్రజలకు సర్పంచ్ గా సేవలందించారు. చెన్నూరు ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులుగా ఫలు దఫాలుగా పని చేశారు.అనేక ప్రజా ఉద్యమాల్లో సిపిఎం పార్టీలో ఒక చురుకైన పాత్ర పోషిస్తూ తన దైన శైలిలో మంచి ముద్ర వేసుకున్నారు మధిర మాజీ ఎమ్మెల్యే బోడేపూడి వెంకటేశ్వరావు , కట్టా వెంకటనరసయ్యలతో కలిసి సమకాలిక రాజకీయ నాయకుడిగా ఆయన పని చేశారు. తన సొంత గ్రామమైన లింగాలలో ఆదివారం మాట్టూరు అంత్య క్రియలు జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 02 ఫిబ్రవరి 2025

# ప్రజారంజక బడ్జెట్ ను ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్

## -ప్రధాని మోదీ దార్శనికత కు నిదర్శనం ఈ బడ్జెట్, -బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

కేంద్ర బడ్జెట్ 2025-26 కేవలం లెక్కల పద్దు మాత్రమే కాదు అని ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికత, స్వావలంబన, వృద్ధి మరియు శ్రేయస్సుతో కూడిన వికసిత్ భారత్ కు ఒక రోడ్ మ్యాప్ అని బి.జే.పి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.రైతు సంక్షేమం నుంచి మధ్యతరగతికి ఉపశమనం వరకు, మహిళలు యువతకు సాధికారత కల్పించడం నుంచి స్టార్టప్ లకు ప్రోత్సాహం వరకు మౌలిక సదుపాయాలు కల్పన నుండి పెట్టుబడులను ప్రోత్సహిం చడం వరకు అన్ని రంగాల కు ప్రాధాన్యత కల్పించారన్నారు.ఈ బడ్జెట్ దేశంలోని ప్రతి ఒక్కరిని, వారి కలను సాకారం చేసే దిశగా సాగిందని,సాహసోపేతమైన, సమ్మిళిత భవిష్యత్తుకు బంగారు బాట పరిచేలా ఉన్న బడ్జెట్ ను రూపొందించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

---

# ప్రభుత్వ రంగానీ నిర్వీర్యం చేసి,ఢిల్లీ,బీహార్ ఎన్నికల కోసం పెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్

## -కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు,ఉమ్మడి ఖమ్మం జిల్లాకు తీవ్ర అన్యాయం.
## -సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్న.నాగేశ్వరరావు
## -ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ నీ వ్యతిరేకిస్తూ.
## -సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బిజెపి,మోడీ దిష్టిబొమ్మ దహనం.

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

నేడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రభుత్వ రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేసి,పేద ప్రజలపై తీవ్ర భారాలను మోపి కార్పొరేట్లకు అనుకూలంగా కేవలం ఢిల్లీ, బీహార్ ఎన్నికలలో లబ్ది పొందేందుకు,తెలంగాణకు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఎలాంటి కేటాయింపులు లేకుండా పెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ అన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్న.నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీ, మోడీ ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ నీ వ్యతిరేకిస్తూ సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవన్ నుండి సరిత క్లినిక్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం బిజెపి,మోడీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.సిపిఎం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్న.నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో ప్రజలకు అతి ముఖ్యమైన విద్య రంగానికి,వైద్య రంగానికి, ఉద్యోగాల కల్పనకు కావాల్సిన అధిక నిధులను కేటాయించలేదని,యల్.ఐ.సి లాంటి అనేక భీమా రంగ ప్రభుత్వ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే ప్రభుత్వ రంగ సంస్థలలో విదేశీ, కార్పొరేట్ పెట్టుబడులను పెట్టే విధంగా రూపకల్పన చేశారని,బడ్జెట్ లో ముఖ్యంగా నిత్యావసర,పెట్రోల్,డీజిల్ ధరలను పెంచి పేద ప్రజలపై తీవ్ర భారాలను మోపారని,బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం త్వరలో జరగబోయే ఢిల్లీ, బీహార్ ఎన్నికలలో బడ్జెట్ లో ఎక్కువ నిధులు కేటాయించి ఎన్నికలలో దొడ్డి దారిలో గెలవాలని పెట్టిన బడ్జెట్ లాగా ఉందని,బీజేపీ,యన్.డి.ఏ పాలిత రాష్ట్రాలకు మాత్రమే ఎక్కువ నిధులు కేటాయించారని,తెలంగాణకు తీవ్ర



అధిక నిధులు కేటాయించలేదని ఆయన అన్నారు.బడ్జెట్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అనేక ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు కానీ, యూనివర్సిటీ ఏర్పాటుకు కానీ,భద్రాచలం కొవ్వూరు రైల్వే లైన్ కి,ప్రాజెక్టుల,పరిశ్రమల స్థాపనకు కానీ అసలు నిధులు కేటాయించకపోవడంతో తీవ్ర అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు.వెంటనే కేంద్ర బడ్జెట్ నీ సవరించాలని లేనియెడల దేశ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం.వెంకటేశ్వరరావు,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాధినేని .రమేష్, యర్రా.శ్రీనివాసరావు,జిల్లా కమిటీ సభ్యులు మెరుగు .సత్యనారాయణ, యం.ఏ.జబ్బార్,దొంగల.తిరుపతిరావు ఎక్.మీరా, పిన్నిటి.రమ్య, తాళ్లపల్లి.కృష్ణ,సుధాకర్,త్రి టౌన్ కార్యదర్శి భూక్యా. శ్రీను,టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల.సుదర్శన్, వన్ టౌన్ కార్యదర్శి షేక్.నాగుల్ మీరా, అర్బన్ మండల కార్యదర్శి బత్తుల.ఉపేందర్ ,జిల్లా నాయకులు నైమునిస.బేగం,అమరావతి,కుమారి,చింతల.రమేష్, టీ. ప్రవీణ్,సదానందం,పి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

---

# విభజన హామీ ప్రకారం తెలంగాణకు ప్రత్యేక నిధులు కేటాయింపు చేయాలి

## -ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలు దగ్ధం

వైరా టౌన్(సూర్య న్యూస్):-



కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన 2025-26 బడ్జెట్లో వ్యవసాయ రంగం లో ఎరువులు సబ్సిడీ 4 వేల కోట్ల రూపాయలు,ఫసల్ భీమా కు3 వేల కోట్ల రూపాయల కోత పడింది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శనివారం వైరా బస్టాండ్ సెంటర్లో తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పత్రాలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగం చేశారు కానీ దేశం లో మూడు, నాలుగు రాష్ట్రాల కు నిధులు కేటాయింపులు చేసి ఎక్కువ రాష్ట్రాలకు మొండి చేయి చూపిస్తూ అన్యాయం చేశారు అని అన్నారు, విభజన చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రం కు ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు, వ్యవసాయ రంగం కు, ఉపాధి హామీ పథకం కు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు బొంతు సమత, వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి గుమ్మా నరసింహారావు, సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, పైడిపల్లి సాంబశివరావు, పారుపల్లి శ్రీనాథ్, సంక్రాంతి పురుషోత్తం, ఎస్ డి పాషా,వడ్లమూడి మధు, పొసంగులపాటి చలపతిరావు, కామినేని రవి, అమరనేని కృష్ణ, సంక్రాంతి వినయ్ తదితరులు పాల్గొన్నారు

---

# నిర్మలమ్మ పద్దు అదుర్స్

## -బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు.

ఖమ్మం సూర్య మేజర్ న్యూస్



ఉపాధి కల్పన, మధ్యతరగతి ప్రజలే దేశ అభివృద్ధికి కీలకమన్న కేంద్ర ప్రభుత్వం. ఈ బడ్జెట్ మధ్య తరగతికి వరాల జల్లు అన్న తాండ్ర వినోద్ రావు. ఈరోజు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ చాలా ఆశా జనకంగా ఉందని ఒకసారి బడ్జెట్ ని పరిశీలిస్తే మును పెన్నడు లేని విధంగా దేశ అభివృద్ధే లక్ష్యంగా మధ్యతరగతి కుటుంబాల అభివృద్ధికి బాటలు వేసినట్లు కనిపిస్తుందని బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు అన్నారు. మధ్యతరగతి ప్రజల కోసం 40వేల గృహాలు బడ్జెట్లో ప్రవేశ పెట్టడం, 12 లక్షల వరకు ఇన్కమ్ టాక్స్ లేకపోవడం, నగరాల అభివృద్ధి కొరకు అర్బన్ చాలెంజ్ ఫండ్ క్రింద లక్ష కోట్లు మంజూరు చేయడం, విద్యుత్ రంగంలో సంస్కరణలు, యువత లో నైపుణ్యం పెంచేందుకు ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం, రైతులకు ఇచ్చే వడ్డీ రాయితీ 5లక్షలకు పెంచడం, కొత్తగా 117 ప్రాంతాలకు విమాన సర్వీసులు ఏర్పాటు చేయడం దానివల్ల దాదాపు 4కోట్ల మందికి విమాన సర్వీస్ వెసులు బాటు కానుందని,క్యాన్సర్ బల్క్ డ్రగ్ తయారీకి పన్ను మినహాయింపు దానివల్ల తగ్గనున్న క్యాన్సర్ మరియు అరుదైన వ్యాధుల ఔషధాల ధరలు, 200 డే కేర్ క్యాన్సర్ కేంద్రాల ఏర్పాటు, పురాతన వ్రాత ప్రతుల సర్వే, డాక్యుమెంటేషన్ కొరకు జ్ఞాన భారతం, 2033 నాటికి ఐదు స్వదేశీ రియాక్టర్ల నిర్మాణం, పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య భీమా ఇలా అనేక అంశాలు ఉన్నాయని ఈరోజు లోక్ సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని వారు ఈ సందర్భంగా తెలియచేస్తూ సంతోషాన్ని వెలిబుచ్చారు.

---

# వల్లాపురంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించిన:-వైరా ఎమ్మెల్యే

## -హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు



ఖమ్మం (సూర్య బ్యూరో):

మండల పరిధిలోని వల్లాపురం గ్రామంలో నల్లమోతు నరసింహారావు ఇంటి నుండి తమ్మారపు రాధాకృష్ణ ఇంటి వరకు సిమెంటు రోడ్డు నిర్మాణానికి 3 లక్షల రూపాయల నిధులను వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్,వెంకట సాయి కి కేటాయించగా శనివారం రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వెంకటసాయి మాట్లాడుతూ ఎమ్మెల్యే కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వేమూరి పుల్లారావు, మన్నేం హనుమంత రావు, వేల్పుల రామారావు, తుమ్మల సత్యం,తుమ్మల రాణా ప్రతాప్,వేమూరి రామారావు,వడ్డేపూడి రామస్వామి,గొర్రె ముచ్చు యాకోబు,బుర్రి ఇశ్రాయేలు చింతమాల సుమన్,కొమ్మినేని రమేష్,కొమ్మినేని నాగరాజు తమ్మారపు లక్ష్మణ్ పాటి పుల్లారావు,గుమ్మ నాగయ్య, గుమ్మ కృష్ణ తమ్మారపు ముత్తయ్య,ఎర్రగాని వీరయ్య, నల్లమోతు నరసింహారావు, చట్టు హనుమంతరావు,వడ్డేపూడి వర్రాజు, ఎర్రగాని అర్జున్, మలమంటి లక్ష్మణ్, వేల్పుల నారాయణ,కొమ్మినేని తులి సమ్మ,వేమూరి పద్మావతి, చట్టు నరసమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సేల్ చైర్మన్ గా సీనియర్ న్యాయవాది వెల్లంకి వెంకటేశ్వర రావు నియామకం



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** టిపిసిసి లీగల్ సెల్ స్టేట్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సెల్ చైర్మన్ గా సీనియర్ న్యాయవాది వెల్లంకి వెంకటేశ్వర రావుని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ని బలోపేతం చేయాలని పిపీలు,జిపీలు, ఏజీపీలు, కాంగ్రెస్ పార్టీ కొరకు కష్టపడి పని చేసిన వారికి పారదర్శకతో వచ్చే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు, అలాగే అన్ని బార్లలో నెలకొన్న న్యాయవాదుల సమస్యలను తీర్చడానికి లీగల్ సెల్ కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా పొన్నం అశోక్ గౌడ్ ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ , కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కొత్తగూడెం నియోజకవర్గం టిపిసిసి సభ్యులు జేబీ శౌరి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ,లీగల్ సెల్ రాష్ట్ర బాధ్యులు ఆకుల సత్యనారాయణమూర్తి, మూమిన్,సీనియర్ న్యాయవాదులు వివి సుధాకర్ రావు, విజయ్ కుమార్, పోసాని రాధాకృష్ణ, మారపాక రమేష్ కుమార్,గడిపల్లి మహేష్,అరకల కరుణాకర్,సాకా రామకృష్ణ,వేల్పుల సుధాకర్,యాస యుగంధర్, నరసింహ చారి, నాగేశ్వరరావు, వడ్లకొండ హరిప్రసాద్, అంకుష్ పాషా, గురుమూర్తి, పాల్గొన్నారు.

## జీతాలు చెల్లించాలంటూ ఎంపీడీవో కు వినతి పత్రం



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** తమకు మూడు నెలలు నుండి జీతాలు రావడం లేదంటూ తమ దీర్ఘకాలిక ఉద్యోగ భద్రత సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యో గులు ఎంపీడీవో బయ్యారపు అశోక్ కు వినతిపత్రం అందజేసి పెన్ డౌన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని తక్షణం పెండింగ్ జీతాలు విడుదల చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే దశలవారీగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్లు, ఈసీ, పాల్గొన్నారు.

## సోనియా గాంధీ వ్యాఖ్యలను ఖండించిన మాలోత్ గాంధీ నాయక్



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్రపతి పై సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలపై బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. 'దళిత, ఆదివాసీ, ఓబీసీ, పేదలు పురోగతి సాధిస్తుంటే అవమానించడం గాంధీ కుటుంబాన్ని ఉద్దేశించి అలవాటని విమర్శించారు. ఆదివాసీ మహిళ దేశ ప్రథమ పౌరురాలు కావడాన్ని జమిందారీ ఆలోచనావిధానం కలిగిన కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతున్నదని ఆరోపించారు. ఆదివాసీ బిడ్డ ప్రసంగాన్ని విసుగు పుట్టించిందని ఆ కుటుంబసభ్యుడొకరన్నారని, మరొకరు ఇంకో అడుగు ముందుకేసి పూర్ థింగ్ అని వ్యాఖ్యానించారన్నారు. ఇది దేశంలోని 10 కోట్ల మంది ఆదివాసీ అక్కచెల్లెళ్లతో పాటు ప్రతి పౌరుడికీ అవమానం' అని గాంధీ నాయక్ పేర్కొన్నారు. సోనియా గాంధీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం పూర్తిగా కాంగ్రెస్ పార్టీ పెత్తందారీ, పేదల వ్యతిరేక, ఆదివాసీ వ్యతిరేక స్వభావాన్ని చాటుతున్నదన్నారు. రాష్ట్రపతికి, దేశంలోని ఆదివాసీలకు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.

## ఆటోని ఢీ కొట్టి బొగ్గు టిప్పర్

### స్వల్ప గాయాలతో బయటపడ్డ ఆటో డ్రైవర్



**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)–** ఆటోని ఢీ కొట్టి బొగ్గు టిప్పర్ బోల్తా కొట్టిన ఘటన రుద్రంపూర్ సింగరేణి పార్క్ వద్ద శనివారం జరిగింది. సత్తుపల్లి నుండి బొగ్గులోడుతో వస్తున్న టిప్పర్ ఫైవ్ ఇంక్లైన్ ఏరియాకి చెందిన వ్యక్తి ఆటోని శనివారం ఢీ కొట్టింది. ప్రమాదంలో టిప్పర్ సైతం అదుపుతప్పి జాతీయ రహదారి పై బోల్తా పడింది. ఈ ఘటనలో ఆటో డ్రైవర్ జాఫర్ స్వల్ప గాయాలతో తృటిలో తప్పించుకున్నాడు. టిప్పర్‌లోని బొగ్గు జాతీయ రహదారి పై పడడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఈ ఘటనలో ఆటోతో పాటు రోడ్డు పక్కన పార్క్ చేసి ఉన్న మరో ద్విచక్ర వాహనం కూడా నుజ్జునజ్జయింది.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్





### వివాహ వేడుక,దేవాలయంలో విగ్రహ నిర్మాణం శంకుస్థాపనలో ఎమ్మెల్యే

### పలు బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** జూలూరుపాడు మండలంలోని పలు గ్రామాల్లో వైరా నియోజకవర్గం.పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే స్థానిక ఎల్లంకి ఫంక్షన్ హాల్లో ఏన్కూర్ మాజీ జెడ్పిటిసి బాదావత్ బుజ్జి,బాలాజీ ల కుమారుడు నరేష్ శ్రీదివ్య వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు ఆకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.అనంతరం పాపకొల్లు ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కొరకు భూమి పూజ నిర్వహించి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.పాపకొల్లు భీమ్లతండాలో ఇటీవల మరణించిన బోడ రాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ముత్యాలమ్మ కాలనీ లో ధరావత్ వినోద్ (గాంధీ)కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.మండలంలోని బచ్చల కోయగూడెంలో బోర్ర నందిని,బచ్చల సూరమ్మ చిత్రపటాలకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నివాళులర్పించారు.పాపకొల్లు పెద్ద హరిజనవాడ గ్రామంలో కొమ్ము కుసుమ ఇటీవల మరణించిన సమాచారం తెలిసి కుటుంబ పరామర్శించారు.ఈ కార్యక్రమాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు లేళ్ల వెంకట రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చౌడం నరసింహారావు,రామిశెట్టి నాగేశ్వరరావు,వేల్పుల నరసింహారావు, దారావత్ రాంబాబు,నున్న కృష్ణయ్య, కొలిపాక వెంకటేశ్వర్లు,తోట శ్రీను, రామిశెట్టి రాంబాబు, కొదుమూరి కోటేశ్వరరావు, భూక్యా అమృనాయక్,రొకటి రంగారావు, పాపిన్ని జనార్దన్ రావు, ధర్మరాజుల వెంకట నారాయణ, మిరియాల కిరణ్ కుమార్, బోడా బాబూలాల్, మెంతుల కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గుగులోత్ ప్రియాంక, పాపకొల్లు మాజీ ఎంపీటీసీ స్వాతి, అనగంటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంకెల గారడీతో మాయ చేసి చూపించారు

### సామాన్యులకు అందని ద్రాక్షగా కేంద్ర బడ్జెట్

### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)–** ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ ప్రజలను అంకెల గారడీతో మాయ చేసి చూపించారని, ఆశల పల్లకిలో ఊరేగించి ఉసురుమనిపించారని టీపీసీసీ సభ్యులు నాగా సీతా రాములు విమర్శించారు. బడ్జెట్ పెంచి చూపించినప్పటికీ లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులకు చూపడం దిగజారిన దేశ ఆర్థిక పరిస్థితికి నిదర్శనంగా కనిపిస్తుందన్నారు. పేదరికం నుండి 25 కోట్ల మందిని బయట తీసుకొస్తే ఆకలి సూచికలో ప్రపంచంలో 102వ స్థానం నుండి 107వ స్థానానికి ఎలా దిగజారిందో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పాలన్న ఆయన తగ్గుతున్న తలసరి ఆదాయం దేనికి సంకేతమో అర్థం చేసుకోవచ్చన్నారు. దేశంలో 30 కోట్ల మంది యువత నిరాశ నిస్పృహల్లో ఉన్నారని వారి ఉపాధి కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పలేదని, దేశవ్యాప్తంగా దారిద్ర రేఖకు దిగువనున్న కోట్లాదిమంది ప్రజలకు నేటికీ కనీస సౌకర్యాలు కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. పేద ప్రజల కష్టార్జితం ద్వారా సంపాదించిన దేశ సంపధను మోడీ ప్రభుత్వం సంపన్నులకు, కార్పొరేట్లకు కట్టబెట్టింది. 11సంవత్సరాల పాలనలో పేదల సంక్షేమంపై శీతకన్ను, విద్య, వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. వేతన జీవులకు సంఘటిత అసంఘటిత కార్మిక వర్గానికి తీవ్ర నిరాశ మిగిలిందన్నారు. అవినీతిని నిరోధించామని చెబుతున్నప్పటికీ దేశంలో ప్రభుత్వ గణాంకాలే అవినీతి పెరిగిందని సూచిస్తున్నాయని, బిజెపి పాలన దేశాన్ని దివాలా తీయించిన యుగమని అభివర్ణించారు. ఈబడ్జెట్ దేశ ప్రజలను నిరాశ పర్చిందని, బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంతో పాటు దేశం దివాలా తీస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

## గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలి–డిఈఓ





**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలకు ఎంతో విలువలున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరికీ ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి అన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో శనివారం టేకులపల్లి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కల్చరల్ మీట్ వర్క్ షాప్ నిర్వహించారు. డిఈఓ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు జిల్లాల్లో ఎంపిక చేసిన ఐదు పాఠశాల లో ఈ కల్చరల్ మీట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో మన జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల టేకులపల్లి ఎంపిక అయిందని తెలిపారు. ఇక్కడి విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటల్లో పాటల్లో ముందు ఉన్నారని మెచ్చుకున్నారు. గిరిజన సంప్రదాయాలు. ఆచార వ్యవహారాలు. కళలు అంతరించి పోకుండా ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిందని వివరించారు. పూర్వీకులు మనకు అందించిన సాంప్రదాయాలను ముందు తరాలకు అందిద్దామని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. అలాగే గిరిజన వేషధారణ కట్టుబాట్లు కళ్లకు కట్టినట్లుగా పెయింటింగ్స్ వేశారు. ఈ సందర్భంగా దీనికి విశేష కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు మెరుగు శ్రీనివాస్ నీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి నాగ రాజాశేఖర్, ఎంఈఓ జగన్, సతీష్ కుమార్, సైదులు, అన్నామని, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చుంచుపల్లి ఎంపీడీవోగా సుభాషిని బాధ్యతల స్వీకరణ



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** చుంచుపల్లి నూతన ఎంపీడీవోగా సీహెచ్. సుభాషిని శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ మండలంలో అభివృద్ధి పనులతో పాటు ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.అంతకు ముందు ఆమెకు పలువురు అభినందనలు తెలిపారు.

# కొత్తగూడెం రీజియన్ అధ్యక్ష కార్యదర్శులుగా శరత్, సతీష్ ఎన్నిక

### 17 మందితో కార్యవర్గం ఎన్నిక

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్ లో ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (టియూసిఐ) కొత్తగూడెం రీజియన్ రెండవ మహాసభ శుక్రవారం జరిగింది. ఈ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎనుకున్నారు. అధ్యక్షులుగా అమర్లపూడిశరత్ (సత్తుపల్లి) ఉపాధ్యక్షులు కొత్తపల్లి రఘు (ఇల్లందు), ప్రధాన కార్యదర్శి పెద్ద బోయిన సతీష్ (కొత్తగూడెం), సహాయ కార్యదర్శి పి సంజీవరెడ్డి (మణుగూరు), కోశాధికారి మరియా (కొత్తగూడెం), కార్యవర్గ సభ్యులుగా శంకర్, దేవి, జానీ, అశోక్, శాంత కుమారి, ఎం శంకర్, ఎస్ కే రఫీ. రమేష్. రవి. ఇందిరా. ప్రసాద్. రామకృష్ణ. లతోపాటు నూతన కార్యవర్గాన్ని 17 మందితో ఎన్నుకున్నారు. ఈ మహాసభలో కొన్ని తీర్మానాలు కూడా చేయడం జరిగింది. వేతనాల పెంపుదలకై సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, సింగరేణిలో ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్లను కాంట్రాక్ట్



కార్మికులకు కేటాయించాలన్నారు. ప్రతి నెల 7వ తారీకు వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి నెల కార్మికులకు మస్టర్స్ నిప్పులు ఇవ్వాలని. సీఎం పీఎఫ్ లెక్కలు జమా వివరాలు తెలియజేయాలని. నర్సరీ సులభ్ కోల్డ్ ట్రాన్స్పోర్ట్ లాంటి తదితర సెక్షన్లకు సీఎం పిఎఫ్ కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా వేతనాల పెంపదలకై తదితర సమస్యల పరిష్కారానికి సింగరేణి రీజియన్ వ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులు ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## ఒకేలక్ష్యం.. ఒకేగమ్యం.. ఒకేకుటుంబం...



### కార్మికులు ఐక్యంగా తమ విధులు నిర్వర్తించాలి

### డివైజిఎం సివిల్ పి రాజశేఖర్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** ప్రతీకార్మి కుడు తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని డివై జిఎం సివిల్ పి రాజశేఖర్ అన్నారు. కొత్తగూడెం కార్పొరేట్ రైటర్ బస్తీలోని సివిక్ విభాగంలో కాంటాక్ట్ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న పి.సాంబయ్య అనే కార్మికుడి పదవి విరమణ సందర్భంగా సింగరేణి ఆధ్వర్యంలో సింగరేణి సివిల్ విభాగం ఏర్పాటుచేసిన పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేట్ డివైజియం (సివిల్ )రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంబయ్య 20 సంవత్సరాల కాలంలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారని అందరితో కలిసిమెలిసి పని చేశాడని తోటి కార్మికులతో అధికారులతో గౌరవంగా ఉన్నాడని కొనియాడారు. సాంబయ్య లాగ ప్రతీ కార్మికుడు కూడా క్రమశిక్షణ నిబద్ధతతో తమకు అప్పగించిన విధులను చేయడమే సాంబయ్యకు ఇస్తున్న పదవీ విరమణ కానుకగా భావించాలన్నారు. ఏకార్మికుడికైనా ఎలాంటి ఇబ్బంది కలిగిన తన దృష్టికి తేవాలని ఎల్లవేళలా కార్మికులకు అందుబాటులో అండగా ఉంటానని కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ముందుంటానని కార్మికులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని ప్రమాదాలు జరగకుండా తమకు కేటాయించిన పలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు సాంబశివరావు (జెటిఓ)ఎస్కే కాజా, కాంట్రాక్టర్లు వై శ్రీనివాస్ రమేష్ కాంట్రాక్ట్ సూపర్వైజర్లు బంగారి లక్ష్మణ్, ఎస్కే గౌస్ పాషా, ఐఎఫ్టియు నాయకులు ఎన్.సంజీవ్, వి.నాగలక్ష్మి, కే.సంధ్య, వి.కళ్యాణి,కే.కృష్ణ,నరసింహ,భగవాన్, రామకృష్ణ, పోశం, కొండలరావు,తదితరులు పాల్గొన్నారు,

# బడ్జెట్‌లో విద్యా రంగానికి కేటాయింపులు ఏవి?

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో విద్యా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేలా ఉందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ విద్యా రంగానికి కేంద్ర బడ్జెట్ లో 10 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం 2.53 శాతం మాత్రమే నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. బీజేపి అధికారంలోకి వస్తే ఏడాదికి రూ 2కోట్లు ఇస్తామని హామీనిఎక్కడా ప్రస్తావించలేదని రాష్ట్రంలో బీజేపీ కి 8 మంది ఎంపీలు ఉన్నా నిధులు రాబట్టంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. పునర్విభజన చట్టంలో పొందు పరిచిన హామీల ప్రస్తావన లేదని, ట్రైబల్ యూనివర్సిటీకి బడ్జెట్ లో నిధులు కేటాయించలేదని, ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద యెత్తున నిధులు కేటాయించి ఎన్నికలు లేని రాష్ట్రలకు మొండి చెయ్యి చూపడం సరైంది కాదన్నారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేతలు



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** పాల్వంచలోని సుగుణా గార్డెన్స్‌లో కాంగ్రెస్ నాయకులు వూకంటి గోపాలరావు, లక్ష్మిల పుత్రిక వివాహ వేడుకకు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు, తుంబురు. దయాకర్ రెడ్డి ,టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు హాజరై నూతన వధూవరులు తన్మయి -సాత్విక్ లను ఆశీర్వదించారు.

## జిఎం (పర్సనల్) వెల్ఫేర్‌గా అదనపు భాద్యతలు చేపట్టిన కవిత నాయుడు

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి జి.ఎం.(పర్సనల్) ఐ.ఆర్.పి.ఏం కవిత నాయుడు జిఏం (పర్సనల్) వెల్ఫేర్ గా శనివారం అదనపు



భాద్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సలహా దారులు దమ్మాలపాటి శేషయ్య, కేంధ్ర కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తి తదితర యూనియన్ నాయకులు ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతి నిజాయితీగా జి.ఏం (పర్సనల్) ఐ ఆర్ పి.ఏం గా పనిచేస్తున్న కవిత నాయుడు జి.ఏం (పర్సనల్) వెల్ఫేర్ బాధ్యతలను కూడా సక్రమంగా నిర్వహిస్తూ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్పొరేట్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ క్రిస్టోఫర్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి ఎస్.రాము, వివిద డిపార్ట్మెంట్ల పిట్ కార్యదర్శులు టి. నాగయ్య, రామ్ శంకర్, సుధీర్, బొంతు శ్రీను, నితిన్, శ్యామ్, రామకృష్ణ, రబ్బాని, సుష్మా, జీడి రమేశ్, రవీందర్, బొట్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిన కేంద్రం

### కేంద్ర బడ్జెట్ లో మైనారిటీ లకు మొండి చేయి

### మైనారిటీ జిల్లా అధ్యక్షులు యండీ యాకూబ్ పాషా



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో మైనారిటీల పట్ల సవతి తల్లి ప్రేమను ప్రదర్శించారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా శనివారం ఒక ప్రకటనలో అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నేటి వరకు ప్రవేశపెట్టిన బడ్జెట్లలో మైనారిటీల సంక్షేమానికి ఏనాడు కూడా ప్రాధాన్యత కల్పించలేదని అన్నారు. గత ఏడాది బడ్జెట్ లో మైనారిటీ లకు రూ. 3183.24కోట్లు కేటాయించగా ఈ యేడాది రూ. 3350 కోట్ల ను మాత్రమే కేటాయించారని, గత యేడాదితో పోలిస్తే రూ. 167కోట్లు మాత్రమే పెంచారని అన్నారు. గత రెండేళ్లుగా కేంద్ర ప్రభుత్వం పేద మైనారిటీలకు అందిస్తున్న ఉపకార వేతనాలను కూడా పూర్తిగా రద్దు చేసిందని, గణాంకాలలో మాత్రం మైనారిటీ ఉపకార వేతనాలకు నిధులు కేటాయిస్తున్నట్టు చూపిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి ఒక్క పథకం కూడా అమలు జరగట్లేదని మైనారిటీలను విద్యా పరంగా, ఆర్థిక పరంగా అణగాద్రొక్కాలనే ఆలోచనలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు.

# లక్ష డబ్బులు -వేలాది గొంతులు చలో హైదరాబాద్

**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** లక్ష డబ్బులు -వేలాది గొంతులు చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని దాసరి శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా శనివారం జిల్లా కేంద్రమైన బస్టాండ్ సెంటర్లో గోడ వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు దేపంగిరమణయ్య, ఎంఎస్ఎఫ్ నియోజవర్గం ఇన్చార్జి దాసరి సారథి మాదిగ, చెంగల గురునాథం మాదిగ, ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసనపల్లి కృష్ణ మాదిగ, ఎంఎస్పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంగూరి రామ్మూర్తి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కో-కన్వీనర్ అలవాల రాజా మాదిగ,గంగపురి శీను మాదిగ హుస్సేన్



మాదిగ, బొక్క రాంబాబు, కొప్పుల తిరుపతి మాదిగ, సూర్య వాణి నరసింహారావు, లత, హేమ, ఈశ్వరయ్య, ప్రశాంత్, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను తనిఖీ నిర్వహించిన న్యాయమూర్తి జీ.భానుమతి



**సుజాతనగర్ ,సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని వేపలగడ్డ లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే, పడమటి నర్సాపురం లో ఉన్న పోస్ట్ మెట్రిక్ గిరిజన బాలికల కళాశాల వసతి గృహమును, ఆశ్రమ బాలికల పాఠశాలను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి శనివారం అకస్మాత్తుగా తనిఖీ చేసారు. ఈ క్రమంలో పిల్లలకి నాణ్యమైన ఆహారం అందుతుందా లేదా, పిల్లలకి సరైన మెనూ పెడుతున్నారా లేదా, వారికి కావలసిన సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయా లేదా, పిల్లలకి వస్తున్న ఆహార పదార్థాలు సరైన నిల్వ చేస్తున్నారా లేదా, పాఠశాల ఆవరణం పరిశుభ్రంగా ఉందా లేదా అని పరిశీలించారు. ఈ తనిఖీలో న్యాయమూర్తితో పాటు న్యాయవాది ఎం. రాజమల్లు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె, ఐడీసి చైర్మన్ మువ్వా





**దమ్మపేట,సూర్య (మేజర్‌న్యూస్)-** మండలపరిధిలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే జారె ఐడీసి చైర్మన్ మువ్వా శనివారం విస్తృతంగా పర్యటించారు. దీనిలో భాగంగా మొద్దులగూడెం గ్రామంలో మేడా అప్పారావు కుమారుని వివాహ వేడుకలో పాల్గొని పెళ్లికుమారుడిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు...మల్కారం గ్రామంలో మాజీ ఎంపీటీసీ నాయుడు శ్రీను మనవడి అన్నప్రాసన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న దేరంగుల సూర్యం, కందుల నరసయ్యని పరామర్శించి పెరాలసిస్తో బాధపడుతున్న బొమ్మగాని జయరాం కి ఫిజియోథెరపీ చేశారు.కోడిసెలగూడెం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన పెనుబల్లి భరత్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.గండుగులపల్లి గ్రామంలో కూకలకుంట వెంకటేశ్వరరావు సతీమణి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మంగాయమ్మ పార్ధివదేహానికి తెదేపా జిల్లా నేత రామయ్య నివాళి



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-** జూలూరుపాడు గ్రామంలో అనారోగ్యంతొ మరణించిన సబ్బతి మంగాయమ్మ పార్ధివదేహానికి సింగరేణి సంస్థ రిటైర్డ్ అండర్ మేనేజర్,తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు ఆరెం రామయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. మంగాయమ్మ కుమారులు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ విష్ణుమూర్తి, సీనియర్ పాత్రికేయులు శివమూర్తి ల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలొ బాపట్ల పూర్ణచందర్ రావు,సీనియర్ పాత్రికేయులు దుద్దుకూరి రామారావు,మోదుగు ప్రభాకర్,ఆదాం,షేక్ సిద్ధిఖ్ తదితరులు పాల్గొన్నారు.

## మంగాయమ్మకు టియుడబ్ల్యూజె(143)జిల్లా నాయకుల నివాళి



### విష్ణుమూర్తి,శివమూర్తి లకు పరామర్శ

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-** జూలూరుపాడు గ్రామంలో అనారోగ్యంతొ మరణించిన సబ్బతి మంగాయమ్మ పార్ధివదేహానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టియుడబ్ల్యూజే (143)జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీ పూలమాల పూలమాల వేసి నివాళులర్పించారు. మంగాయమ్మ కుమారులు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ విష్ణుమూర్తి, సీనియర్ పాత్రికేయులు శివమూర్తి ల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలొ ట్రెంజు అధ్యక్షులు వట్టికొండ రవి, టియుడబ్ల్యూజే జిల్లా బాధ్యులు కొలిపాక చంద్రశేఖర్,షేక్ ఖాసీం,సీనియర్ పాత్రికేయులు మోటమర్రి రామకృష్ణ, ప్రసాద్, చిరంజీవి, నరేష్, రాజ్ కుమార్, షేక్ బుడెన్ పాషా, సిద్ధిఖ్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి విద్యుత్ డిమాండ్ మేరకు థర్మల్ కేంద్రాలకు బొగ్గు సరఫరా చేయాలి



### రోజుకు 2.6 లక్షల టన్నులకు తగ్గకుండా ఉత్పత్తి, రవాణా జరగాలి

### 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి

### నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తికి ఏరియా జీఎంలు చర్యలు తీసుకోవాలి

### సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ప్రతీ రోజూ 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. రోజుకు కనీసం 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాలని, తద్వారా బొగ్గు ఉత్పత్తిని పెంచుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవి సమీపిస్తోండటంతో దేశంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని.. దీన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏరియాలు కూడా ప్రణాళికాబద్ధంగా ఉత్పత్తిని పెంచాలని సీఎండీ అన్నారు. కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి వస్తున్న డిమాండ్ మేరకు రోజుకు 11 రేకులకు తగ్గకుండా బొగ్గు సరఫరా చేయాలని, అలాగే సింగరేణి తో ఇంధన సరఫరా ఒప్పందాలు ఉన్న అన్ని విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును సరఫరా చేయాలని స్పష్టం చేశారు. బొగ్గు సరఫరా విషయంలో రైల్వే విభాగంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. కొత్తగూడెం ఏరియా మెరుగైన ఉత్పత్తి సాధించడంపై ఏరియా అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్న ఏరియాలు పుంజుకొని పనిచేయాలన్నారు. బొగ్గు ఉత్పత్తి సాధనలో నాణ్యతకు, రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నాణ్యమైన బొగ్గును మాత్రమే వినియోగదారులకు సరఫరా చేయాలని, అలాగే ప్రతీ కార్మికుడు కూడా స్వీయ రక్షణ పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. నాణ్యత, రక్షణ విషయంలో ఏరియాలోని అన్ని స్థాయిల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) మనోహర్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.

# కార్పొరేట్లకు రాయితీలు పేదలకు భారాలు మోపే బడ్జెట్

### వంద శాతం ఎఫ్డీఐ లతో దేశానికి ప్రమాదకరం

### రైతులు , కార్మికులు, వ్యవసాయ కార్మికులను విస్మరించిన బడ్జెట్



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)-** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మచారి లు విమర్శించారు, శనివారం సీఐటీయూ, రైతు వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కాగితాలు దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 50 , 65,345 లక్షలకోట్ల బడ్జెట్ లో గ్రామీణ పేదలకు రాయితీలను కట్ చేసి బడా కార్పొరేట్లకు రాయితీలను ఇచ్చిందని, కార్మికులకు కనీస వేతనం ఊసే లేదన్నారు, పేదలకు రైతాంగానికి సబ్సిడీలు తగ్గించడాన్ని వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు, వంద శాతం ఎఫ్డీఐ లు దేశ ప్రగతికి ప్రమాదకరమని విమర్శించారు. ప్రభుత్వ భూములు అమ్మకం ద్వారా రూ 10 లక్షల కోట్లను ఆదాయం సమకూర్చుకుంటామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటన ఆందోళన కలిగించే అంశమని తక్షణమే ఈ ప్రతిపాదనలో వెనక్కి తీసుకొని సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, వై, వెంకటేశ్వర్లు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిద్దెల రాములు, సోల్తి రఘు,జబ్బ సంధ్య,రాము, నర్సింహారావు,శ్రీదరాచారి, రాంబాబు,కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)-** రాష్ట్రపతి ద్రౌపది ముర్మని ఒక పేద మహిళా భారతదేశ అత్యున్నత పదవి రాష్ట్రపతి అని జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ అవమానించారు. భారత రాష్ట్రపతి పదవిని అలంకరించిన మొదటి ఆదివాసి మహిళను ఉద్దేశించి చేసిన ఇటువంటి వ్యాఖ్యలు గిరిజన వర్గాల ఆత్మగౌరవానికి ముఖ్యంగా గిరిజన మహిళలకు అవమానకరం,ఇట్టి విషయంపై భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఎక్కడ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై నిరసనలు చేస్తారని శనివారం ఉదయం తెల్లవారుజామున కొత్తగూడెం జిల్లా ఎస్టి మోర్చా జనరల్ సెక్రెటరీ శ్రీరామ్ సాయికిరణ్, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్ యాదవ్, లెనిన్ ను కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ వారు అరెస్ట్ చేశారు.